Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 203 | హైదరాబాద్ | మంగళవారం 16 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



# శాంతి.. శాంతి!

## 19న సంధిపై సంతకాలు.. జెనీవాలో ఇరాన్‌తో ఒప్పందం

- హోర్ముజ్ నుంచి తొలి నౌక భారత్‌కే..
- 18న గుజరాత్‌కు 'దిశ' ట్యాంకర్
- డీల్‌పై ఇప్పటికే డిజిటల్‌గా సంతకాలు జరిగాయి
- 60 రోజులపాటు ఒప్పందం అమలులో ఉంటుంది
- ఆ సమయంలో శాశ్వత సంధిపై మలిదఫా చర్చలు
- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన

-2లో

ప్రపంచమంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అమెరికా–ఇరాన్ శాంతి ఒప్పందం ఎట్టకేలకు ఖరారైంది. ఈ నెల 19న స్విట్జర్లాండ్ లోని జెనీవాలో శాంతి ఒప్పందంపై లాంఛనంగా రెండు దేశాలు సంతకాలు చేస్తాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రకటించారు.




# బడి ముసుగులో దందా!

## సేవే లక్ష్యంగా పాఠశాల ఏర్పాటు

- చెరబట్టిన ఇద్దరు కేటుగాళ్లు
- వారితో పొసగక వెళ్లిపోయిన మంచివాళ్లు
- ఆడిందే ఆటగా.. చదువే వ్యాపారంగా..
- చర్చనీయాంశంగా పాఠశాల తీరు

విద్యార్థులకు చదువు చెప్పి.. వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని.. చదువు వ్యాపారంగా మారిన తరుణంలో సేవే లక్ష్యంగా ఆ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటైన ఆ పాఠశాల ఇటు విద్యార్థులను.. అటు వారి తల్లిదండ్రుల మన్నలను పొందింది. క్రమశిక్షణ.. నాణ్యమైన విద్యకు మారుపేరుగా నిలిచిన ఆ పాఠశాలపై కొందరు అక్రమార్కుల కన్ను పడింది.

**సిరిసిల్ల, జూన్ 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

సులభంగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో ఆ బడిలో భాగస్వాములయ్యారు. మంచి ఉద్దేశంతో పాఠశాల ఏర్పాటు చేసిన వారిని పక్కకు తప్పించి.. ఇప్పుడా పాఠశాలను పూర్తి కమర్షియల్‌గా మార్చేసి కోట్లు కూడగట్టుకునే పనిలో ఉన్నారా అక్రమార్కులు. ఉన్నత ఆశయంతో సిరిసిల్ల న్యూ బస్టాండ్ సమీపంలో కొందరు ఓ పాఠశాలను ప్రారంభించారు. ఉన్నత చదువులు లక్ష్యంగా.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాది వేసేలా ఆ పాఠశాల నడిపించారు. ఐదుగురి భాగస్వామ్యంలో ఈ పాఠశాల ప్రారంభం కాగా, తొలిరోజుల్లోనే మంచి పేరు సంపాదించుకుంది. భాగస్వాముల్లో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా, సమాజానికి మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో, సేవా భావంతో పాఠశాలలో పెట్టుబడి

- మిగతా 2వ పేజీలో




# మెట్రో విస్తరణలో రేవంత్ ప్రభుత్వం విఫలం

## ప్రధానిని ప్రశ్నించలేక.. ప్రతిపక్షంపై నిందలా?: కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, జూన్ 15 (ప్రజాతీర్పు)**

మెట్రో రెండోదశ విస్తరణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విఫలమైందని, ఇది ఆయన అసమర్థ పాలనకు నిదర్శనమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. మెట్రో పనులకు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, భారాసపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై సోమవారం ఒక ప్రకటనలో కేటీఆర్ స్పందించారు. "మెట్రో ఫేజ్–2 ప్రాజెక్టును కేంద్రం నుంచి సాధించలేక.. తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ముఖ్యమంత్రి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. యూపీ, అహ్మదాబాద్, వైజాగ్ వంటి నగరాలకు కేంద్రం మెట్రోలను మంజూరు చేస్తుంటే.. హైదరాబాద్‌కు ఎందుకు తీసుకురాలేకపోయారో ముందుగా ఆయన ప్రజలకు జవాబు చెప్పాలి? మెట్రో విస్తరణకు అనుమతి ఇవ్వని కేంద్రాన్ని, ప్రధానిని ప్రశ్నించే సత్తా లేని ముఖ్యమంత్రి.. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు భారాసపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. నాడు కాంగ్రెస్ పాలనలో మెట్రో పనులు 28 శాతం కూడా పూర్తి

- మిగతా 2వ పేజీలో

# భాగస్వామ్యం సమున్నతంగా

## భారత్, స్లోవేకియా మధ్య సత్సంబంధాలు బలోపేతం.. కుదిరిన 11 ఒప్పందాలు

స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫీకోతో మోదీ ద్వైపాక్షిక చర్చలు



-2లో

జీ7 శిఖరాగ్ర సదస్సులో భాగంగా యూరప్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోదీ సోమవారం స్లోవేకియాలో దేశ రాజధాని బ్రటిస్లావాలో ఆ దేశ ప్రధాని రాబర్ట్ ఫీకోతో ద్వైపాక్షిక చర్చ లు జరిపారు. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలను 'సమగ్ర భాగస్వా మ్యం'స్థాయికి ఉన్నతీకరిస్తున్నట్లు చర్చల సందర్భంగా మోదీ ప్రకటించారు.



# కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు!

## మెట్రో తొలిదశ స్వాధీనం, రెండో దశ ప్రాజెక్టుపై కుట్రపూరితంగా వ్యవహరించారు

- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణ
- ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి రూ.13,600 కోట్ల రుణం రాకుండా చేశారు
- ప్రధాని మోదీ రాజీనామా చేస్తే తానూ రాజీనామా చేస్తానని స్పష్టీకరణ



హైదరాబాద్ మెట్రో రైలు తొలి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా, రాష్ట్రంలో మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టు చేపట్టకుండా కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి కుట్రపూరితంగా అడ్డుకున్నారని రేవంత్‌ఆరోపించారు.

**హైదరాబాద్, జూన్ 15 (ప్రజాతీర్పు)**

'ఒప్పందం ప్రకారం తొలి దశ ప్రాజెక్టు స్వాధీనానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ) నుంచి అవసరమైన రుణం విడుదలకు జూన్ 15 చివరి రోజు. బ్యాంకులు సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయి. ఈ రోజు కిషన్‌రెడ్డి రుణం విడుదల చేయిస్తడా? చేయించడా? చివరకు రిజర్వ్ బ్యాంకు నుంచీ గ్యారెంటీ తెచ్చి ఇచ్చాం. ఇక ఫిట్టింగ్ పెట్టడానికి ఏం లేదు. రుణం ఆపడానికి కారణం ఏమిటో చెప్పండి. రుణం విడుదల చేయించడానికి మీరు మాట్లాడతరా? మాట్లాడరా? రెండో విడత మెట్రో రైలు విస్తరణ

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ కాంగ్రెస్‌పై రాహుల్ ఆగ్రహం

## మీనాక్షి వ్యవహారంతో సీరియస్

- పీసీసీని బాధ్యులను చేసే యోచన
- కమిటీలో భారీ మార్పులు
- అలాగే, మంత్రివర్గంలో కూడా..

కార్యచరణ సిద్ధం చేసిన అగ్రనేత

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ స్వయంగా ఎంపిక చేసి బరిలోకి దించిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురికావడం తెలంగాణ కాంగ్రెస్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నా యి. ఇక్కడి ఓ కీలక నేత లీక్ వల్లే ఆమె నామి నేషన్ తిరస్కరణకు గురైనట్లు రాహుల్‌గాంధీ వద్ద ఆధారాలున్నట్లు తెలుస్తోంది.

**హైదరాబాద్, జూన్ 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

ఈ పరిణామం పార్టీ అగ్రనేతకు తీవ్ర ఆగ్రహం తెప్పించినట్లు సమాచారం. మొత్తంగా చూసుకుంటే రాహుల్ గాంధీ కోటరీలో అత్యంత నమ్మకమైన నాయకురాలిగా మీనాక్షికి పేరుంది. ఆమె నామినేషన్‌ను తిరస్కరించడానికి గల కారణాలు.. ప్రచారంలో ఉన్నట్లు తెలంగాణలోని ఓ కీలక నేత పాత్రపై ఏఐసీసీ ఇప్పటికే ఒక ప్రత్యేక విచారణ కమిటీని రంగంలోకి దించింది. పూర్తిగా కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాల వల్లనే పార్టీ జాతీయ స్థాయిలో ఇంతటి అవమానాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని రాహుల్ గాంధీకి ప్రాథమికంగానే ఒక స్పష్టత



వచ్చేసింది. తన సొంత ఎంపికపైనే దెబ్బకొట్టిన ఈ అంతర్గత శత్రువులను క్షమించే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా భావిస్తున్నట్లు ఢిల్లీ వర్గాలు చెప్తున్నాయి. ఈ లీకేజీ వ్యవహారం కేవలం ఒక రాజ్యసభ సీటును కోల్పోవడం కాదు, రాహుల్ గాంధీ నాయకత్వానికే విసిరిన సవాల్‌గా ఢిల్లీ పెద్దలు చూస్తున్నారు. మీనాక్షి నటరాజన్ వ్యవహారమే కాకుండా పార్టీలో చోటు చేసుకున్న అంతర్గత పరిణామాలకు పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ వైఫల్యమే

- మిగతా 2వ పేజీలో



# సీజేపీ వ్యవస్థాపకుడు దీప్కేపై దాడి

## రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఘటన

**జైపూర్, జూన్ 15 (ప్రజాతీర్పు)**

కాక్రోచెస్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే పై కొందరు యువకులు దాడికి పాల్పడిన ఘటన రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో జరిగింది. దాడికి పాల్పడిన యువకులపై సీజేపీ కార్యకర్తలు తిరిగి పాల్పడటంతో అక్కడ ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పోలీసు లు, భద్రతా బలగాలు అతికష్టం మీద ఇరువర్గాలను

- మిగతా 2వ పేజీలో



# యువకులను బలిచేసి నాయకులు గద్దెనెక్కారు

## తెలంగాణలో 1,200 మంది అమరులను గుర్తించడానికి 12 ఏళ్లయినా సరిపోలేదా?

- జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ప్రశ్న
- దిల్లీలో 'జాతీయ సమగ్రత కోసం జనసేన ప్రస్థానం'

**దిల్లీ, జూన్ 15 (ప్రజాతీర్పు)**

ఏ పోరాటంలోనైనా యువకులను బలిచేసి నాయకులు గద్దెలెక్కుతారని.. అందువల్ల యువత జాగరూకతతో వ్యవహరించాలని జనసేన అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. తెలంగాణలోనూ యువకులను

- మిగతా 2వ పేజీలో

# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు!

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టుకు 50 శాతం నిధుల వాటాతో భాగస్వామ్యానికి కేంద్రం ముందుకు వస్తదా? రాదా? ముందుకు రాకపోతే రాష్ట్రమే పూర్తి వ్యయంతో కట్టుకోవడానికి కేంద్రం ఎన్‌ఓసీ ఇవ్వాలి. ఉత్తరప్రదేశ్, అహ్మదాబాద్, వైజాగ్‌కు కూడా మెట్రో ఇచ్చారు. విశ్వనగరం హైదరాబాద్‌కు ఇవ్వడం లేదంటే వివక్ష ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలి..' అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మెట్రో తొలి దశ ప్రాజెక్టు స్వాధీనానికి అవసరమైన రుణం కోసం ఐఆర్‌ఎఫ్‌సీని ఒప్పించి అన్ని ఒప్పందాలు చేసుకున్నాం. మే 30 నాటికే అప్పు విడుదల కావాలి. జూన్ 1 నుంచి మెట్రోను పూర్తిగా ఎల్‌అండ్‌టీ నుంచి స్వాధీనం చేసుకునేలా ఒప్పందం చేసుకున్నాం. ప్రభుత్వం పెట్టుబడి వాటాగా రూ.1,400 కోట్ల మార్జిన్ మనీతో పాటు రూ.84 కోట్ల పేపర్ ఫీజు కట్టింది. ఐఆర్‌ఎఫ్‌సీ రూ.13,600 కోట్ల రుణం విడుదల చేయాల్సి ఉండగా, కరెక్టుగా ఈ సమయంలోనే (గతనెల 20న) కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్, 21న కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన కిషన్‌రెడ్డి.. ఇంత సులువుగా మీరు రేవంత్‌రెడ్డికి అప్పులు ఇస్తే తెలంగాణలో బీజేపీ ఉండాలా? మూసివేయాలా? అని తిరకాసు పెట్టడంతో రుణం విడుదల చేయకుండా కేంద్రం పీటముడి వేసుకుని కూర్చుంది.' అని సీఎం ఆరోపించారు. 'రెండో దశ ప్రాజెక్టుకు కేంద్రం ఎన్‌వోసీ ఇస్తే ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి 4 శాతం వడ్డీతో మళ్లీ రూ.40 వేల కోట్ల రుణం తెచ్చుకుంటాం. మీ 50 శాతం నిధుల వాటా అవసరం లేదు..' అని రేవంత్ అన్నారు. 'ఎవరితో సంబంధం లేకుండా రేవంత్‌రెడ్డి 122 కి.మీ.ల మెట్రో కట్టుకుంటే మోదీ, కిషన్‌రెడ్డి, కేంద్ర ప్రభుత్వం గురించిన చర్చ ఉండదు. అప్పుడు రాజకీయంగా నష్టం వస్తుందనే ఆలోచనతో ఎక్కడికక్కడ ఛిన్నాభిన్నం చేయడానికి బీఆర్‌ఎస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయి. ఖట్టర్‌ను కలవడానికి వెళ్లినప్పుడు కిషన్‌రెడ్డి నన్నెందుకు తీసుకునిపోడు? వరంగల్ ఎయిర్‌పోర్టు కొలిక్కి వచ్చాక కేంద్రమంత్రి రాంమోహన్ నాయుడిని కలిసి ఏం మాట్లాడిండో ఎందుకు చెప్పడు? అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి ఏం మాట్లాడిండో ఎందుకు చెప్పడు?..' అని సీఎం నిలదీశారు. 'నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2009లో మెట్రో రైలు నిర్మాణానికి టెండర్లు పిలిచారు. వైఎస్ అకాల మరణం తర్వాత నాటి సీఎం రోశయ్య రూ.15 వేల కోట్లతో 70 కి.మీ.ల కారిడార్‌తో 2017లోగా మెట్రో రైలు నిర్మాణం పూర్తి చేయడానికి ఎల్‌అండ్‌టీ సంస్థతో పీపీపీ విధానంలో ఒప్పందం చేసుకుని పనులు ప్రారంభించారు. అయితే 2014లో కేసీఆర్ సీఎం అయ్యాక చారిత్రిక కట్టడాల పేరుతో మూడు మార్గాల్లో అలైన్‌మెంట్ మార్చాలని ఎడతెగని పేచీ పెట్టడంతో పనులు ఆలస్యమై 2020కి కానీ పూర్తి కాలేదు. మూడేళ్ల జాప్యంతో వ్యయం రూ.22వేల కోట్లకు పెరిగింది. మెట్రో రైలు రెండో దశకు అనుమతి, నిధులివ్వాలని మేము అధికారంలోకి వచ్చాక ప్రధాని, కేంద్ర పట్టణాభివృద్ధి, రైల్వే, ఆర్థిక శాఖల మంత్రులను కలిసి విజ్ఞప్తి చేశా. ఎల్‌అండ్‌టీని భాగస్వామిని చేస్తేనే అనుమతిస్తామని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఖట్టర్ షరతు పెడితే ఎల్‌అండ్‌టీ తిరస్కరించింది. గత ప్రభుత్వం పనులు స్తంభింపజేయడంతో రూ.7 వేల కోట్ల నష్టం వచ్చిందని పేర్కొంది. ఎల్‌అండ్‌టీతో ఒప్పందం చేసుకోవాలంటూ కేంద్రం మరోసారి మెలిక పెట్టగా, ఆ సంస్థ మళ్లీ తిరస్కరించింది. దీంతో ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో రైలు కొనుగోలే ఏకైక ప్రత్యామ్నాయం అని కేంద్రం చెప్పింది. ఇందుకు ఎల్‌అండ్‌టీని ఒప్పించి, మంత్రివర్గంలో, అసెంబ్లీలో చర్చించి ఆమోదించాం..' అని సీఎం వివరించారు. 'రెండో దశ విస్తరణకు 50శాతం నిధుల వాటా ఇవ్వడానికి కేంద్రం ఒప్పుకుందని కిషన్‌రెడ్డి చెప్పిన దాంట్లో వాస్తవముంటే కాగితం చూపించాలి. తెలంగాణ తరఫున కేంద్ర కేబినెట్ ర్యాంకు మంత్రివి నువ్వు ఒక్కడివే. మంత్రివర్గం భేటీలో పీఎం మోదీతో నువ్వే మాట్లాడాలి. కేసీఆర్‌కు భయపడి, లొంగిపోయి కిషన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. నేను నీకు అండగా నిలబడతా కేసీఆర్‌ను భయపెట్టు. కిషన్‌రెడ్డికి అంత తెలివి లేదు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నాడు. ఛత్రపతి సినిమాలో వేణుమాధవ్ అపరిచితుడి వేషం వేసుకుని అందరినీ బెదిరించినట్టు.. 'నీ సంగతి చూస్తా 'అని రామచందర్‌రావు నన్ను బెదిరిస్తుండు. నేను భడేభాయ్(మోదీ)ను కూడా కలిసా. కింద(రాష్ట్రంలో) సమస్యలుంటాయి..అవి ఏందో చూడు అన్నారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు చాలా మందిని కలిసి వచ్చిన. వారితో జరిగిన చర్చను బయటపెట్టడం అనైతికమని కొన్ని విషయాలు చెప్పుకోదలుచుకోలేదు..' అని రేవంత్ అన్నారు.

### కేంద్రం ఎన్నో పార్టీలపై ఆధారపడి ఉంది..

హామీలు అమలు చేయని సీఎం రేవంత్ రాజీనామా చేయాలని కిషన్‌రెడ్డి చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. 'మూడు ఎన్నికల మేనిఫెస్టోల్లో ఇచ్చిన హామీల్లో ఏదీ మోదీ అమలు చేయలేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఫిజికల్లీ హ్యాండీకాప్డ్ (వికలాంగ ప్రభుత్వం). ఎన్నో పార్టీలపై ఆధారపడి ఉంది. స్పష్టమైన మెజారిటీ లేదు. నాకు పూర్తి మెజారిటీ ఉంది. ఎవరిపై ఆధారపడలేదు. నన్ను రిజైన్ చేయమని అడిగే నైతిక హక్కు వారికి లేదు. అయినా మోదీ చేస్తే నేనూ రాజీనామా చేయడానికి సిద్ధం..' అని సీఎం స్పష్టం చేశారు.

# యువకులను బలిచేసి నాయకులు గద్దెనెక్కారు

(మొదటి పేజీ తరువాయి)



బలిచేసిన నాయకులు గద్దెనెక్కారని ఆక్షేపించారు. 1,200 మంది యువత ఆత్మబలిదానం చేస్తే.. ఆ అమరవీరులను గుర్తించేందుకు 12 ఏళ్లయినా సరిపోలేదా? అని ప్రశ్నించారు. 'జాతీయ సమగ్రత కోసం జనసేన ప్రస్థానం' పేరుతో ఢిల్లీలో సోమవారం నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి కార్యక్రమంలో ముగింపు ఉపన్యాసం చేస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఒక జాతీయ పార్టీ ఎన్ని రాష్ట్రాల్లో, ఎన్ని ఎన్నికల్లో పోటీ చేసింది? అని చూడకుండా వారు రాజ్యాంగ విలువలను పాటిస్తున్నారా? లేదా? అన్నది చూడాలి. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధానం పాటించడం కుదరదు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం జనసేన మీటింగ్‌కు అనుమతి నిరాకరించడం ద్వారా రాజ్యాంగ దుర్వినియోగానికి పాల్పడింది. ఈ రోజు మనం అందరం జెన్‌జీ అని మాట్లాడుతున్నాం. కానీ, అంతకుముందే తెలంగాణ కోసం 1,200 మంది ముక్కుపచ్చలారని పిల్లలు ప్రాణత్యాగం చేశారు. జెన్‌జీకి ముందే అలాంటి ఒక యువతరం ఉందని గుర్తుంచుకోవాలి. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన యువతను చూస్తే నాకు ఎనలేని గౌరవం. వారికి నివాళులర్పించడానికి వెళ్తే అనుమతివ్వలేదు. ఇండియా గేట్ వద్దకు వెళ్లి అమర సైనికులకు వందనం చేయాలంటే నేను కశ్మీర్, పంజాబ్‌లో పుట్టి ఉండాలా..? నన్ను అడ్డుకోవడం కాంగ్రెస్ పార్టీ హిపోక్రసీకి నిదర్శనం. నేను తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను. అక్కడ నాకు ఎలాంటి పదవీ అక్కర్లేదు. ఆ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగం. ఆ నేల కోసం నా వంతు కృషి చేస్తానని మనస్ఫూర్తిగా మాటిస్తున్నా.

### అందంగా కనిపించే భావజాలంలో ఇరుక్కుపోవద్దు

ఈ దేశ నిర్మాతలు యువతే. వారిని జెన్‌జీ, ఎక్స్, వై, ఆల్ఫా అని ఏ పేరుతో పిలిచినా తేడా ఉండదు. యువత అప్రమత్తంగా ఉండాలి. అందంగా కనిపించే, వినిపించే భావజాలంలో ఇరుక్కుపోవద్దు. సామాజిక మాధ్యమాల పేరుతో జరుగుతున్న మానసిక దాడికి బలి కావొద్దు. అందమైన పేర్లతో వచ్చే వారిని గుడ్డిగా నమ్మకండి. బాధ్యతాయుతంగా ఆలోచించి, కష్టపడి పనిచేసినవారు తప్పితే గొడవ చేసే వారెవ్వరూ దేశ భవిష్యత్తును నిర్మించలేదని గుర్తించాలి. భారతీయులకున్న భిన్నమైన నేపథ్యం వారి మధ్య అడ్డుగోడలు కాకూడదు. వర్గీస్ కురియన్ కేరళలో పుట్టినా గుజరాత్‌లో క్షీరవిప్లవం సృష్టించిన విషయాన్ని మరచిపోకూడదు. కేరళకు చెందిన ఈ.శ్రీధరన్ దేశానికి అత్యుత్తమ మెట్రో వ్యవస్థను అందించారు. కర్ణాటకలో పుట్టిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య హైదరాబాద్ అభ్యున్నతికి పాటుపడ్డారు. గొప్ప నాయకులు తమ జ్ఞానాన్ని, సేవలను కేవలం తాము పుట్టిన ప్రాంతాలకే పరిమితం చేయలేదు. కానీ, గత కొన్ని దశాబ్దాలుగా మనం ఈ స్ఫూర్తిని కోల్పోతున్నాం. మనందరిదీ ఒకే రాజ్యాంగం, ఒకే పౌరసత్వం, ఒకే గణతంత్రం అన్న సందేశాన్ని దేశం నలుమూలలా చాటాలి" అని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తన తండ్రి అస్థికలను నిమజ్జనం చేయడానికి తాను వారణాసికి వెళ్లినరోజు ముంబయి ఉగ్రవాద ఘటన జరిగిందని.. అందుకే ఆ రోజు భారత్‌కు బలమైన నాయకత్వాన్ని ఇవ్వాలని కాశీ విశ్వేశ్వరుడిని మొక్కుకున్నానని చెప్పారు. తనలాగా ఎంతమంది కోరుకున్నారో తెలియదు కానీ, వారందరి కోరికకు ప్రతిరూపమై ప్రధాని మోదీ వచ్చారని పేర్కొన్నారు. దేశానికి బలమైన నాయకత్వం లేకపోతే విచ్ఛిన్నమైపోతుందని.. అందుకే మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ తొలి తీర్మానం చేశామని తెలిపారు.

# సీజేపీ వ్యవస్థాపకుడు దీప్కేపై దాడి

(మొదటి పేజీ తరువాయి)



చెదరగొట్టి పరిస్థితులను అదుపు లోకి తీసుకొచ్చారు. నీట్ యూజీ లీకేజీకి నిరసనగా సీజేపీ నిరసనకు పిలుపునిచ్చింది. దీంతో సోమవారం జైపూర్‌లోని షహీద్ స్మారక్ వద్దకు వందల సంఖ్యలో మద్దతుదారులు వచ్చి శాంతియుతంగా ఆందోళనకు దిగారు. ఇదే సమయంలో దీప్కే అక్కడికి చేరుకున్నారు. వెంటనే మద్దతుదారులు ఆ యన్ను తమ భుజాలపైకి ఎత్తుకుని ప్రధాన వేదిక వైపు తీసుకువెళుతుండగా కొందరు ఆయనపై భౌతిక దాడికి పాల్పడ్డారు. అప్రమత్తమైన మద్దతుదారులు, పోలీసులు ఆ యన్ను పక్కకు లాగారు. దాడికి పాల్పడిన ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. అ నంతరం దీప్కే 'ఎక్స్'లో స్పందించారు. భౌతిక దాడులు పిరికిపందల పని అంటూ నిప్పు లు చెరిగారు. తాము గాంధీ, అంబేద్క ర్ ఆశయాల మార్గంలో నడిచేవాళ్లమని, శాంతి యుతంగానే తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, తమను భయభ్రాంతులకు గురిచేయా లనుకోవడం మూర్ఖత్వమే అన్నారు.

# శాంతి.. శాంతి!

**వాషింగ్టన్/ టెహ్రాన్, జూన్ 15:**

ఒప్పందంపై డిజిటల్‌గా ఇప్పటికే సంతకాలు చేసినట్లు చెప్పారు. ఒప్పందం ప్రకారం హోర్ముజ్ జలసంధిని ఇరాన్ పాక్షికంగా తెరిచిందని, చమురు నౌకలు ప్రయాణం కూడా మొదలుపెట్టాయని తెలిపారు. 19న జలసరొంధిని పూర్తిగా తెరుస్తారని అన్నారు. ఈ ఒప్పందం 60 రోజులపాటు అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. ఈ 60 రోజుల్లో రెండు దేశాల మధ్య శాశ్వత శాంతి సంధి కోసం తదుపరి చర్చలు జరుగుతాయని తెలిపారు. 'ఇరాన్‌తో డీల్ పూర్తయింది. ప్రపంచానికి శుభాకాంక్షలు. శుక్రవారం స్విట్జర్లాండ్‌లో ఒప్పందంపై సంతకాలు చేయగానే హోర్ముజ్ జలసంధి తెరుచుకుంటుంది. ఈ 60 రోజులు వాణిజ్య నౌకలు ఎలాంటి టోల్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా ప్రయాణించవచ్చు. ఇరాన్ పోర్టులపై కొనసాగుతున్న దిగ్బంధనాన్ని వెంటనే తొలగించాలని మా నావికాదళానికి కూడా ఆదేశాలిచ్చాను' అని ట్రూత్ సోషల్‌లో తెలిపారు. ఒప్పందంపై డిజిటల్‌గా ట్రంప్‌తోపాటు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఇరాన్ పార్లమెంటు స్పీకర్ మొహమ్మద్ బఘర్ ఘలిబాఫ్, మరో ఇరాన్ సీనియన్ నాయకుడు సంతకాలు చేసినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. 19న జరిగేది లాంఛనప్రాయ కార్యక్రమమేనని పేర్కొంది. డిజిటల్ సంతకాలు జరిగిన విషయాన్ని జేడీ వాన్స్ కూడా ధ్రువీకరించారు. ట్రంప్ ప్రకటనను ఇరాన్ మొదటిసారి అధికారికంగా ధ్రువీకరించింది. అయితే, అది శాంతి ఒప్పందం కాదని, అవగాహన ఒప్పందం (ఎంవోయూ) మాత్రమేనని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ ఒప్పందం సజావుగా అమలయ్యేలా చూసే బాధ్యత అమెరికాదేనని ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ సోమవారం స్పష్టంచేశారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులను నిలువరించే బాధ్యత కూడా అమెరికాదేనన్నారు. కచ్చితమైన షరతుల మేరకే ఈ ఒప్పందానికి తాము అంగీకారం తెలిపామని ఇరాన్ విదేశాంగ ఉపమంత్రి కాజెమ్ ఘరిబబాది అన్నారు. కాగా, ఒప్పందంలో 14 ప్రధాన అంశాలు ఉన్నట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. అయితే, అమెరికా గానీ, ఇరాన్ గానీ ఒప్పందంలోని అంశాలను అధికారికంగా బయటపెట్టలేదు. కాగా, శాంతి ఒప్పందంపై సంతకాలు జరిగిన వెంటనే హోర్ముజ్‌లో వాణిజ్య నౌకల రక్షణకు గస్తీ కాసేందుకు తమ నౌకాదళాన్ని మోహరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ తెలిపారు. రెండుమూడు రోజుల్లోనే తమ విమాన వాహక నౌక చార్లెస్ డీ గెలీలీని మోహరించగలమని పేర్కొన్నారు. శాంతి ఒప్పందం ద్వారా ఇరాన్‌కు భారీగా నిధులు సమకూరనున్నట్లు ఆ దేశ మీడియా తెలిపింది. వివిధ దేశాల్లో ఇరాన్‌కు ఉన్న దాదాపు 25 బిలియన్ డాలర్ల(రూ.2.37 లక్షల కోట్లు) నిధులను అమెరికా గతంలో స్తంభింపజేసింది. వీటిలో ఈ ఒప్పందంపై సంతకాలు కాగానే సగం నిధులను ఇరాన్ తీసుకొనేందుకు అమెరికా అంగీకరించినట్లు సమాచారం. రెండు దేశాల మధ్య శాశ్వత శాంతి సంధి కుదిరితే యుద్ధం, ఆంక్షల వల్ల నష్టపోయిన ఇరాన్ పునర్నిర్మాణానికి 300బిలియన్ డాలర్ల (28.41 లక్షల కోట్లు)ను వివిధ మార్గాల ద్వారా సమకూర్చేందుకు అమెరికా సూత్రప్రాయంగా అంగీకరించినట్లు ఇరాన్ మీడియా తెలిపింది. ఇరాన్ చమురు ఎగుమతులపై ఆంక్షలను ఎత్తివేయనుండటంతో ఆ దేశానికి భారీగా నిధులు వచ్చిపడనున్నాయి.

### మా ఆధ్వర్యంలోనే సంతకాలు: పాక్ ప్రధాని

స్విట్జర్లాండ్‌లో శుక్రవారం జరిగే శాంతి ఒప్పంద కార్యక్రమానికి పాకిస్థాన్ నాయకత్వం వహిస్తుందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. తమ సమక్షంలోనే ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని పేర్కొన్నారు. చర్చలకు సహకరించిన తుర్కియే, ఖతార్, సౌదీ, ఈజిప్ట దేశాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒప్పందాన్ని ఎలా అమలు చేయాలన్న అంశంపై మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు చర్చలు జరగనున్నాయని పేర్కొన్నారు.

### మాకు సంబంధం లేదు: ఇజ్రాయెల్

అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయెల్ తిరస్కరించింది. ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు.. ఈ ఒప్పందానికి తాము కట్టుబడి ఉండబోమని తెగేసి చెప్పినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. 'ఈ ఒప్పందం ఇజ్రాయెల్‌తోపాటు ప్రపంచం మొత్తానికి చెడు చేస్తుంది. అమెరికాతో కలిసి మేము ఇరాన్‌పై నిర్వహించిన సంయుక్త మిలిటరీ ఆపరేషన్‌లో ఎంతో సాధించాం. అదంతా ఇప్పుడు వృథా కారాదు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలు సమకూర్చుకోకుండా, ఆ దేశ ప్రస్తుత పాలకులను తొలగించేందుకు మేమే సొంతంగా భిన్న మార్గాల్లో ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉంది. లెబనాన్‌లో హెజ్బొల్లాను పూర్తిగా తుదముట్టించే వరకు మా సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తాం' అని ఇజ్రాయెల్ ఆర్థికమంత్రి బెజలెల్ స్మోట్రిక్ ప్రకటించారు. ఇజ్రాయెల్ సర్వస్వతంత్ర దేశమని, అమెరికా చెప్పినట్లు వినాల్సిన అవసరం తమకు లేదని జాతీయ భద్రతా శాఖ మంత్రి ఇటమన్ బెన్ గ్రివ్ తేల్చిచెప్పారు.



# భాగస్వామ్యం సమున్నతంగా

**బ్రటిస్లావా, జూన్ 15**

ఈ సందర్భంగా కీలక రంగాల్లో పరస్పర సహకారం, వాణిజ్యం బలోపేతమే లక్ష్యంగా 11 కీలక ఒప్పందాలను ఇరుదేశాల అగ్రనేతలు కుదుర్చుకున్నారు. వలసలు, డిజిటల్ సాంకేతికత, రక్షణ, ఉన్నత విద్య, క్వాంటం కమ్యూనికేషన్స్ మొదలు పలు రంగాలపై చర్చలు జరిపారు. ద్వైపాక్షిక ఆర్థిక బంధం పటిష్టతే లక్ష్యంగా వీలైనంత త్వరగా ఇండియాయూరప్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలుకు కృషిచేయాలని ఇరు నేతలు అంగీకారానికి వచ్చారు. ద్వైపాక్షిక, బహుముఖ సహకారం మరింత పెరగాలి. అందుకే బంధాన్ని సమగ్ర భాగస్వామ్యం స్థాయికి పెంచుతున్నాం. సమగ్ర భాగస్వామ్యం అనేది మన రెండు దేశాల ఉమ్మడి విశ్వాసాలు, ప్రాధమ్యాలు, ఉమ్మడి భవిష్యత్‌కు ప్రతీక. తాజా చర్చలు రెండు దేశాల బంధాన్ని మరింత సమున్నత శిఖరాలకు చేర్చాయి. అణు శక్తి, జియోథర్మల్ విద్యుత్ వంటి ఇంధన వనరుల ద్వారా ఇంధన భద్రత, సుస్థి రత, స్వావలంభన సాధిద్దాం. మన ఉమ్మడి సామర్థ్యం అమోఘం. మన సంక ల్పాలు అత్యున్నతం. ఆటోమొబైల్స్, రైల్వేలు, అధునాతన తయారీకేంద్రాలు, హరి త సాంకేతికతలకు అధిక ప్రాధాన్యతనిద్దాం. పరస్పర విశ్వాసం, వ్యూహాత్మక భాగ స్వామ్యాన్ని పెంపొందించే దిశగా కలిసి ముందడుగువేద్దాం. భారత్‌ఐరోపా సమా ఖ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి స్లోవేకియా సమ్మతి తెలిపింది. ఒప్పందం అమ ల్లోకి వస్తే ఇరుదేశాల్లోని పరిశ్రమలు, అంకుర సంస్థలు, వాణిజ్యం మును పెన్నడూలేనంతగా ప్రయోజనం పొందటం ఖాయం"అని మీడియా సంయు క్త ప్రకటనలో ప్రధాని మోదీ అన్నారు. రక్షణరంగంలో సహకారంపై ఆసక్తి వ్యక్తీ కరణ(ఎల్‌ఓఐ)పై నిర్ణయం తీసుకున్నారు. ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మం డలి వంటి ఉమ్మడి వేదికలపై పరస్పరం సహకరించుకోవాలని ఇరుదేశాలు అంగీ కా రానికొచ్చాయి. ఇరుదేశాల మధ్య కార్మికులు, వలసదారుల తరలింపుపైనా ఒప్పం దం కుదిరింది. కార్మికుల సంక్షేమ భద్రతా ఒప్పందాన్ని రెండు దేశాలు కుదు ర్చుకున్నాయి. స్లోవేకియాలో పర్యటిస్తున్న మొట్టమొదటి భారత ప్రధాని మో దీయే కావడంతో ఆదివారం రాత్రి దేశ రాజధానిలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. హోటల్‌వద్ద విదేశాంగ మంత్రిజురాజ్‌బ్లానర్ సాదరంగా ఆహ్వానించారు.

# బడి ముసుగులో దందా!

(మొదటి పేజీ తరువాయి)

పెట్టారు. మరో వ్యాపా రవేత్త సైతం పద్ధతిగా, నిజాయితీగా విద్యాసంస్థను నడపాలనే ఆశయంతో అందులో భాగస్వామిగా మారారు. అయితే, మిగిలిన ఇద్దరు భాగస్వాములకు పై ముగ్గురి తీరు నచ్చలేదు. బంగారు కోడిపెట్టలాంటి పాఠశాల వ్యాపారంలో కోట్లు కూడ బెట్టవచ్చునని దురాశ వారిని వెంటాడింది. పైకి మంచి వారిలా నటిస్తూ లోపల కుట్ర పన్నారు. పాఠశాలపై వచ్చే సంపాదన, అధికారం ఎలాగైనా దక్కించుకోవాలని పావులు కదిపారు. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం పాఠశాలలో అక్రమ కార్యకలాపాలకు తెరలేపారు. పాఠశాల నిధులను పక్కదారి పట్టించడం, నకిలీ రశీదులతో తల్లిదండ్రులను మోసం చేయడం, పాఠశాల ప్రాంగణాన్ని రాత్రి వేళల్లో తమ సొంత సొంత వ్యాపారాలకు, ఇతర చట్టవిరుద్ధమైన పనులకు వేదికగా మార్చేశారు.

### అసలు మర్మం అర్థమై..

ఆ ఇద్దరు ప్రబుద్ధుల చర్యలు మిగిలిన ముగ్గురు భాగస్వాములకు మెల్లిమెల్లిగా అర్థం అయింది. నైతిక విలువలు గల ఆ ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు, నిజాయితీ గల వ్యాపారవేత్త వారిని గట్టిగా నిలదీశారు. కానీ, ఆ కేటుగాళ్లు వెనక్కి తగ్గకపోగా, ఎదురుదాడికి దిగారు. దీంతో ఏదైనా జరిగితే తమ ఉద్యోగాలకు మోసం వస్తుందని భావించిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు ఈ వివాదాలకు దూరంగా ఉండాలని భాగస్వామ్యం నుంచి తప్పుకున్నారు. వ్యాపార వేత్త సైతం పేరు చెడగొట్టుకోవడం ఇష్టం లేక వెనక్కి తగ్గారు. ముగ్గురూ పాఠశాల నుంచి తెగతెంపులు చేసుకున్నారు. ముగ్గురు తప్పుకోవడంతో ఆ పాఠశాల పూర్తిగా ఆ కేటుగాళ్ల వశమైంది. ఒకప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన ఆలయం, ఇప్పుడు కేవలం వారి స్వార్థానికి, అక్రమ సంపాదనకు కేంద్రంగా మారింది. చదువును పూర్తిగా వ్యాపారంగా మార్చేశారు. దీంతో విద్యార్థులు.. వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచి విద్యాబుద్ధులు నేర్పుతారని బడిలో చేర్పిస్తే.. ఇలా కేటుగాళ్ల చేతుల్లోకి బడి వెళ్లడంతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

# మెట్రో విస్తరణలో రేవంత్ ప్రభుత్వం విఫలం

(మొదటి పేజీ తరువాయి)

చేయకుండా ప్రాజెక్టును వదిలేసిన పరిస్థితుల్లో.. 2014లో భారాస అధికారం లోకి రాగానే కేసీఆర్ చొరవ తీసుకుని 72 శాతం పనులను పూర్తి చేశారు. కేం ద్రం సహకరించకపోయినా.. రుణాలు సాధించి మెట్రోను పరుగులు పెట్టించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది. మూడేళ్లలో మెట్రో నిర్మాణాన్ని పూర్తి చేసి.. నిత్యం ఐదు లక్షల మంది ప్రయాణిస్తున్నారంటే.. అది భారాస ప్రభుత్వ సమర్థత. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణపై అద్భుతమైన విజయంతో అనేక ప్రణాళికలను భారాస ప్రభుత్వం రూపొందిస్తే.. అధికారంలోకి రాగానే శంషాబాద్ మెట్రోను రద్దుచేసిన ద్రోహం రేవంత్ ప్రభుత్వానిది. రూ.30వేల కోట్ల మెట్రో ఆస్తు లను, భూములను కొల్లగొట్టేందుకే.. నిర్మాణ సంస్థను వెళ్లగొట్టే కుట్ర చేశారు. మె ట్రో రెండోదశను సాధించలేకపోయినందుకు.. మొదటిదశను ఆగం చేసినం దుకు.. సీఎం వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# తెలంగాణ కాంగ్రెస్‌పై రాహుల్ ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

కార ణమని రాహుల్‌గాంధీ భావిస్తున్నట్లు సమాచారం. పీసీసీ అధ్యక్షుడిగా ఉండి కూడా రాష్ట్రంలో పార్టీ అంతర్గత సమాచారాన్ని, రహస్యాలను కాపాడటంలో, సొంత నేతలను కంట్రోల్ చేయడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారనే బలమైన అభిప్రాయానికి హైకమాండ్ వచ్చింది. ఫలితంగా, తెలంగాణలో పార్టీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మహేష్ కుమార్ గౌడ్‌ను పక్కన పెట్టి.. గ్రూపులను అణచగల ఒక అత్యంత సీనియర్, పవర్‌ఫుల్ లీడర్‌ను టీపీసీసీ అధ్యక్ష పీఠంపై కూర్చొబెట్టాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీ కమిటీలనే ప్రక్షాళన పరిమితం చేయకుండా, కేబినెట్‌లోనూ సమూల మార్పులకు శ్రీకారం చుట్టాలని రాహుల్‌గాంధీ భావిస్తున్నట్లు సమాచారం. కొందరు మంత్రుల మధ్య ఆధిపత్య పోరు ఈ లీకేజీ వ్యవహారానికి ప్రధాన కారణమనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ జిల్లాకు చెందిన మంత్రులతో పాటు మరికొందరు కాంగ్రెస్‌లో ఉంటూనే సమాచారాన్ని బీజేపీకి చేరవేసే డబుల్ గేమ్ ఆడుతోందని, ఈ నటరాజన్ ఇష్యూలో కూడా ఆ వ్యాపారవేత్తల హస్తం స్పష్టంగా ఉందని నిఘా నివేదికలు చెప్తున్నాయి. దీంతో ఆ జిల్లాకు చెందిన మంత్రుల శాఖలను మార్చడమా.. లేదా వారినే మార్చడమా అన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఆ ఖాళీ అయ్యే స్థానాల్లో బీసీ నేతలకు సీనియర్లకు చాన్స్ ఇవ్వబోతున్నారని తెలుస్తోంది. ఈ సర్జికల్ స్ట్రైక్ సమయంలో ప్రభుత్వం ఇబ్బంది పడకుండా ఉండేందుకు పార్టీని శాసించగల కొందరు అత్యంత పవర్‌ఫుల్ మంత్రులను ప్రస్తుతానికి టచ్ చేయకుండా.. కేవలం 'వాచ్ లిస్ట్' లో ఉంచి, తగిన సమయంలో వారి సంగతి తేల్చాలని ఏఐసీసీ భావిస్తోంది.



## ఫిషరీస్ ఫండ్ భూమి సర్వే పూర్తి.. కబ్జాదారులకు హెచ్చరిక.. మత్స్యశాఖ అధ్యక్షుడు పోతరవేని క్రాంతికుమార్

**మంథని, జూన్ 15 (ప్రజాతీర్పు)**

మంథని మున్సిపల్ పరిధిలోని అయ్యగారి చెరువు పక్కన సర్వే నంబర్ 20లో ఉన్న 1 ఎకరం 38 గుంటల ఫిషరీస్ ఫండ్‌కు చెందిన భూమిని అధికారుల ఆధ్వర్యంలో సర్వే పూర్తి చేసినట్లు మంథని మత్స్యశాఖ అధ్యక్షుడు పోతరవేని క్రాంతికుమార్ తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఈ సర్వే చేపట్టినట్లు పేర్కొన్నారు. ఫిషరీస్ శాఖకు చెందిన ఈ భూమిని కొంతమంది కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన హెచ్చరించారు. ఫిషరీస్ శాఖకు చెందిన భూమిని ఆక్రమించిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ భూమి సర్వే నిర్వహణకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, మంథని ఆర్డీఓ, ఎమ్మార్వోలకు మత్స్యశాఖ తరఫున క్రాంతికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఫిషరీస్ శాఖ ఆస్తులను పరిరక్షించేందుకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని, ప్రభుత్వ భూములపై ఎలాంటి అక్రమ ఆక్రమణలను ఉపేక్షించబోమని తెలిపారు.



## అమావాస్యనాడు అన్నదానం చేయడం పితృదేవతల ఆశీర్వాదం :శ్రీను గురు స్వామి

**ఎలారెడ్డిపేట, జూన్ 15 (ప్రజాతీర్పు)**

ఎల్లారెడ్డిపేట మండలం కొత్త బస్టాండులో ప్రతి అమావాస్యనాడు అన్నదానం చేయడం పితృ దేవతల ఆశీర్వాదం అని అల్మాస్పూర్ శ్రీను గురు స్వామి అన్నారు ఈరోజు శీను గురుస్వామి తల్లి పందిర్ల లక్ష్మి ఇటీవల చనిపోయింది.వారి ఆత్మ శాంతికై బస్సుస్టాండు లో ప్రజలకు అన్నదానం అందించారు. ఈ సందర్భంగా శ్రీను గురు స్వామి పడుతూ అఖిల భారత అయ్యప్ప ప్రచార సేవా సమితి వ్యవస్థాపకుడు రాజు దేశ్పాండే వారి ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో అమావాస్య రోజు ఎంతో కొంత మందికి అన్నదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంత మన కార్యక్రమం ప్రతి ఒక్కవచ్చని ఇందులో కుల మత భేదం ఏది ఉండదని ఆయన అన్నారు. ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మాల వేసుకుని స్వాములు ప్రతీ కార్యక్రమానికి ముందుకు వచ్చి వారి వంతు సహాయ సహకా అందిస్తున్నందుకు వారిని అందించారు. ఈ కార్యక్రమంలో చకిలం మధు, కందు కూరి రవి ,అల్లాడి ఆంజనేయులు ,చింత బాలరాజు ,గంటా కిరణ్, శ్రీరామోజు శేఖర్ ,కోల బాపురెడ్డి, సింగారం వార్డు సభ్యులు బంటి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 15.**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.



## సిసి రోడ్డు డ్రైనేజీల నిర్మాణల ప్రొసీడింగ్ కాపీలను అందజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే గాడ్డిగారి విఠల్ రెడ్డీ

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు బైంసా) జూన్ 15**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాలలో సుమారు 60 లక్షలకు పైగా సిసి రోడ్డు పనులు మరియు డ్రైనేజీ పనులు మంజూరు చేసి ఇచ్చినందుకు మన ప్రియతమ,ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికీ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి గౌరవనీయులు జూపల్లి కృష్ణారావుకీ మరియు ముధోల్ మాజీ శాసనసభ్యులు గాడ్డి గారి విఠల్ రెడ్డికీ, లోకేశ్వరం మండల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాయకులు.ఈ కార్యక్రమంలో రాజుర సర్పంచ్ ముత్తగౌడ్, మాజీ ఎంపీటీసీ సాయి రెడ్డి,కనకాపూర్ మాజీ సర్పంచ్ నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగయ్య,నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రాజారెడ్డి, చిన్నయ్య,నర్సారెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

# సూర్యాపేట రూరల్ పరిధిలోని అంజనాపురి, మానస నగర్ కాలనీల్లో పోలీసుల 'కార్డన్ అండ్ సెర్చ్'





- 26 ద్విచక్ర వాహనాలు ఆరు కారులు స్వాధీనం.
- ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీల వ్యక్తిగత వివరాలు ప్రస్తుత స్థితిగతులు పరిశీలన.
- సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్ ,ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 15**

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ (ఖ్రూ) గారి ఆదేశాల మేరకు, నేర నియంత్రణ మరియు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో సోమవారం తెల్లవారుజామున సూర్యాపేట రూరల్ పరిధిలోని అంజనాపురి మరియు మానస నగర్ కాలనీల్లో పోలీసులు మెరుపు దాడి (కార్డన్ అండ్ సెర్చ్) నిర్వహించారు. ఈ తనిఖీల్లో సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ బాలు నాయక్ మరియు సుమారు 80 మందికి పైగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలోని ప్రతి నివాసాన్ని, ప్రతి వ్యక్తిని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలైన రాజస్థాన్ మరియు మహారాష్ట్రల నుండి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్న కూలీల వివరాలను సేకరించి, వారి నేపథ్యాన్ని పరిశీలించారు.

### తనిఖీల్లో స్వాధీనం చేసుకున్నవి:

ఈ సోదాల సందర్భంగా సరైన ధృవీకరణ పత్రాలు లేని లి26 ద్విచక్ర వాహనాలనులి మరియు లి6 కార్లనులి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

- ప్రజలకు డీఎస్పీ ప్రసన్న కుమార్ అవగాహన మరియు సూచనలు:

ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, పోలీసులపై నమ్మకాన్ని, ధైర్యాన్ని పెంపొందించడం ఈ కార్డన్ అండ్ సెర్చ్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతూ పలు కీలక సూచనలు చేశారు:

- సైబర్ మోసాల నివారణ: ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. తెలియని లింకులు క్లిక్ చేయడం, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు పంచుకోవడం వంటివి చేయకూడదు.
- డ్రగ్స్ నిర్మూలన: యువతను పెడదోవ పట్టించే డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- రోడ్డు భద్రత: వాహనదారులు రోడ్డు ప్రయాణ సమయాల్లో ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల కలిగే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి.
- నివాసాల అద్దె: కొత్త వ్యక్తులకు ఇండ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి నేపథ్యాన్ని, గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలి. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారు నేర చరిత్ర కలిగి ఉండే అవకాశం ఉన్నందున, యజమానులు అప్రమత్తంగా ఉండాలి.
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కాలనీకి రక్షణ వలయంగా ఉంటాయని ప్రీతి ద్వారా నేరాలు నివారించవచ్చు అని నేరాలు జరిగినట్లయితే ఈ సంఘటనలు జరిగింది అట్లయితే వాటి ఆధారాలను సేకరించి తదితర ఛేదించవచ్చని ఉన్నారు. స్వీయ రక్షణ చర్యలలో భాగంగా ప్రజలు వ్యాపారులు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ప్రజలు తమ పరిసరాల్లో ఏదైనా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సురక్షితమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీఎస్పీ కోరారు.



## బైంసాలో ప్రవేట్ స్కూల్స్ దోపిడిని అరికట్టాలి

- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిర్మల్ జిల్లా
- బైంసా శాఖ ఆధ్వరంలో పత్రికా సమావేశం
- బైంసాలోప్రవేట్ స్కూల్స్ దోపిడి అరికట్టాలని డిమాండ్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు బైంసా) జూన్ 15**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఈరోజు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా.ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ.ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు స్టేట్ హాస్టల్స్ కో - కన్వీనర్ గంగా ప్రసాద్ పైన తప్పుడు ఆరోపణలుతో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్,బైంసా ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈరోజు బైంసా పట్టణంలో పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా ట్రస్మ పనిచేస్తుంది. బైంసా నగరంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా స్కూల్లో అధిక ఫీజులు పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్స్ ,పెన్నులు పెన్సిళ్లు, అమ్ముతున్నారు మేము విద్యా సేవలు అందిస్తున్నాము అని బూటకపు మాటలు చెప్పుకొని విపరీతమైన దోపిడీకి పాల్పడుతున్నారు. విద్యాశాఖ అధికారులు కూడా ప్రవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్నారు. కొన్ని ప్రవేట్ స్కూల్స్ వేదం స్కూల్స్, గౌతమ్ స్కూల్స్, సంస్కార్ స్కూల్స్, విపరీతమైన దోపిడీకి పాల్పడి విద్యను వ్యాపారంగా మార్చుకుంటున్నారు. విద్యార్థి సంఘాలు పేద విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుంటాయి. విద్యను వ్యాపారంగా చేస్తున్న మీలాంటి వారికి సహకరిస్తున్న విద్యాశాఖ అధికారులకు విద్యార్థి సంఘం నాయకులు ఎప్పుడు శత్రువులెక్కని కనబడుతుంటారు పాఠశాలలు మీ ప్రవేట్ ఆస్తులు కావు అవి పూర్తిగా పిల్లల తల్లిదండ్రుల డబ్బులతో నడిచే సంస్థలు విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలకు పోయే హక్కు ఉంది ఈ కార్యక్రమం లో జిల్లా కన్వీనర్ ముడపల్లి దినేష్ జిల్లా నాయకులు అక్షయ్, కార్తీక్, అజయ్,రాంచరణ్, గౌతమ్, సందీప్,మధు, గణేష్,దుర్గ దాస్, వర్మ, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు



## అమ్మ మాట అంగన్వాడి బాట

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 15**

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో సోమవారం అంగన్వాడి కేంద్రాలు పునర్ ప్రారంభం కావడంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో 2.5 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల నమోదును వంద శాతం పెంచడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యం.ఉచిత యూనిఫామ్‌ల పంపిణీ ఈ కార్యక్రమం కింద అంగన్‌వాడీ కేంద్రంలో చేరే ప్రతి చిన్నారికి ప్రభుత్వం తరఫున రెండు జతల ఆకర్షణీయమైన యూనిఫామ్‌లను ఉచితంగా అందజేస్తారు.ఆటపాటల ఆధునిక విద్య చిన్నారుల మేధోవికాసం కోసం సుమారు 57 రకాల ఆధునిక ఆట మరియు విద్యా వస్తువులతో కూడిన 'లెర్నింగ్ కిట్స్' మరియు సరికొత్త పాఠ్యపుస్తకాలను కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు.పౌష్టికాహార భరోసా అంగన్‌వాడీకి వచ్చే పిల్లలందరికీ ప్రతిరోజూ ఉదయం పాలతో పాటు అత్యంత రుచికరమైన, శుభ్రమైన వేడి వేడి అన్నం, పప్పు మరియు కోడిగుడ్లను మెనూ ప్రకారం అందిస్తారు.ఉచిత ఆరోగ్య పర్యవేక్షణ కేంద్రాల్లో చేరిన పిల్లలకు క్రమం తప్పకుండా ఎత్తు,బరువుల కొలత తీయడంతో పాటు సమయానికి వ్యాక్సినేషన్ మరియు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు.స్కూల్ రెడీనెస్ సర్టిఫికేట్, అంగన్‌వాడీలో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకుని ఒకటో తరగతిలోకి వెళ్లే పిల్లలకు ప్రభుత్వం అధికారికంగా విద్యారంభ ధృవీకరణ పత్రాలను అందజేస్తుంది.తల్లిదండ్రులకు విజ్ఞప్తి,ప్రైవేట్ ప్లే-స్కూల్స్ ఫీజుల భారం నుంచి తప్పించుకుని,ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాల్లో కల్పిస్తున్న ఈ ఉచిత కార్పొరేట్ స్థాయి వసతులను,నాణ్యమైన చదువును స్థానిక తల్లులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడమైనది. ఈ పాల్గొన్నవారు నంచర్ల.గ్రామపంచాయతీ సెక్రటరీ, పద్మ గ్రామ సర్పంచ్ కుంటల వనజ శ్రీనివాస్,అంగన్వాడి టీచర్లు ఎడ్ల ఉమారాణి, కుంటాల పద్మ,లింగంపల్లి అనిత, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

# లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ నూతన అధ్యక్షురాలిగా డాక్టర్ శరణ్య యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

### ఈ నెల 21న ప్రమాణ స్వీకార కార్యక్రమం

**రామగిరి, జూన్ 15 (ప్రజాతీర్పు)**



సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ప్రస్తుత అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ పదవీకాలం ఈ నెల 30తో ముగియనుంది. 2025--2026 సంవత్సరంలో ఆయన నాయకత్వంలో క్లబ్ నిర్వహించిన విశిష్ట సేవా కార్యక్రమాలను గుర్తించి, లయన్స్ ఇంటర్నేషనల్ గ్లోబల్ కాజ్ అయిన హంగర్ రిలీఫ్, ఆకలి నివారణ కార్యక్రమాలు విభాగానికి జిల్లా క్యాబినెట్ చైర్‌పర్సన్‌గా నియమించారు. ఈ సందర్భంగా 2026--2027 సంవత్సరానికి సంబంధించిన నూతన కార్యవర్గ ఎన్నికలను లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ కావేటి రాజగోపాల్, జోన్ చైర్మన్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించగా, క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా డాక్టర్ శరణ్య యాదవ్‌ను నూతన అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా అబ్బు కేశవ రెడ్డి, కోశాధికారిగా టి వి. సురేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్లుగా దుబ్బాక సత్యరెడ్డి, బుద్దర్తి బుచ్చన్న పటేల్, ఎల్ సి ఐ ఎఫ్, గ్లోబల్ కాజ్ కో-ఆర్డినేటర్‌గా మొల్మూరి శ్రీనివాస్, ఐ విజన్ అండ్ పర్మినెంట్ ప్రాజెక్ట్ సర్వీస్ చైర్‌పర్సన్‌గా గంట వెంకటరమణ రెడ్డి, ఫ్యామిలీ అండ్ ఉమెన్ కో-ఆర్డినేటర్‌గా మంద్రి శరణ్య, క్లబ్ యాక్టివిటీస్ కో-ఆర్డినేటర్‌గా మాచర్ల లావణ్య, క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ కో-ఆర్డినేటర్‌గా పట్నం వసుంధర, అడ్మినిస్ట్రేటివ్ కో-ఆర్డినేటర్‌గా ప్రీతి, స్కూల్ యాక్టివిటీస్ కో-ఆర్డినేటర్‌గా జి. సత్యనారాయణ, ఫార్మర్ సపోర్ట్ యాక్టివిటీ కో-ఆర్డినేటర్‌గా గుండా శ్రీనివాస్, క్లబ్ సర్వీస్ కో-ఆర్డినేటర్‌గా కొప్పుల శ్రీపాదరావు, క్లబ్ మార్కెటింగ్ చైర్‌పర్సన్‌గా మారుపాక సాగర్, పర్యావరణ యాక్టివిటీస్ చైర్‌పర్సన్‌గా చింతిరెడ్డి సదారెడ్డి, అవేర్నెస్ ప్రోగ్రామ్ ఇంచార్జిగా కొట్టె రాజ్‌కుమార్, మెంబర్షిప్ కో-ఆర్డినేటర్‌గా దొడ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా మిరియాల రాజిరెడ్డి, కేఎన్ చారి, వనం రామచందర్ రావు, దొంతుల సాయికృష్ణ, పుల్లెల సురేష్, చందుపట్ల ప్రతాప్ రెడ్డి, కాటం సత్యం, ఇ. సత్యనారాయణ, ఎల్లంకి రామారావు, బెల్లం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ నెల 21న సెంటినరీకాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో సాయంత్రం 6 గంటలకు జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ విజయ రేకులపల్లి చేత ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం మాట్లాడిన నాయకులు, లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా నిలుస్తూ సమాజ సేవలో ముందుంటుందని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు లయన్స్ క్లబ్‌లో చేరి సమాజాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యుల సహకారంతో 2026--2027 సంవత్సరంలో క్లబ్‌ను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఈసారి క్లబ్‌లో మహిళకు ప్రత్యేక స్థానం కల్పించినందున అందరం కలిసి మహిళల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# బీడి ప్యాకర్ల వేతనం పై రాష్ట్ర ప్రభుత్వం విధించిన ప్రొఫెషనల్ ట్యాక్స్‌ను రద్దు చేయాలి

- అర్హులైన బీడి కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి
- కట్ట రాజన్న టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుల డిమాండ్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) జూన్ 15**



తెలంగాణ ప్రగతిశీల బీడి వర్కర్స్ యూనియన్ టీయూసీఐ ఆధ్వర్యంలో కుబీర్ మండలం చాత గ్రామంలోని బీడీ సెంటర్ లోకార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బిడి వర్కర్స్ యూనియన్ టియూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్ట రాజన్న మాట్లాడుతూ. గత 54 ఏళ్లుగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ, బీడీ కార్మికుల హక్కులకై నిరంతరం పోరాడుతుందని తెలిపారు. బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు నెలకు 15,000/-రూ” వేతనం దాటిన వారికి రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న ప్రొఫెషనల్ ట్యాక్స్ ను రద్దు చేయాలని, బీడీ ప్యాకర్స్ ప్రభుత్వ ఉద్యోగులు కారు కాబట్టి, కాయ కష్టం చేసి జీవనం సాగిస్తున్న కార్మికులు కాబట్టి ప్రొఫెషనల్ ట్యాక్స్ ను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమపై 28% శాతం జిఎస్ఎస్టీ విధించడంతో మరియు బీడీ కట్ట పే పుర్రె ఎముకల గుర్తులను ముద్రించడంతో బీడీ పరిశ్రమ నిర్వీర్యం అయిపోతుంది. బీడీ ఉత్పత్తులు తగ్గిపోవడంతో రోజుకు 8-10 రోజుల పని లభిస్తుంది కనుక బీడీ కార్మికులను అడుకోవలసింది పోయి ట్యాక్సుల పేరుతో నష్టపరచడం సిగ్గుచేటని అన్నారు. బీడీ కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన బీడీ కార్మికులకు 2016 /-రూ” జీవన భృతి అందిస్తుంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం బీడీ కార్మికులను చిన్న చూపు చూస్తూ బీడీ పరిశ్రమను అంధకారంలోకి నెడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు జీవన భృతి ఇస్తున్నట్టు. కేంద్ర ప్రభుత్వం కూడా బీడీ కార్మికులకు 6000/-రూ” జీవన భృతి ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయుసిఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్. బక్కన్న, రామ లక్ష్మణ్ లు మరియు బీడీ కార్మికులు పాల్గొన్నారు.



# జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 15.**

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుపేద రోగులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు. జగిత్యాలలో రూ. 235 కోట్లతో నిర్మాణ దశలో ఉన్న 450 పడకల అత్యాధునిక నూతన ఆసుపత్రి భవన పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కొత్త ప్రాజెక్టుతో జగిత్యాల జిల్లా ఉత్తర తెలంగాణలోనే ఒక పెద్ద హెల్త్‌కేర్ హబ్‌గా మారుతుందని, నిధుల సద్వినియోగం మరియు మౌలిక వసతుల మెరుగుదలపై కలెక్టర్ బి. సత్య ప్రసాద్ వైద్య అధికారులతో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఆసుపత్రిని ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ?ఈ సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, జిల్లా ప్రభుత్వ వైద్యులు డా. సుజాత, సభ్యులు టీవీ సూర్యం సిరిసిల్లశ్రీనివాస్, సూపరిండెంట్ డా. కృష్ణ మూర్తి, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. సునీల్, ఆర్ ఎం ఓ డా. రామకృష్ణ, శ్రీనివాస్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# అల్పాక్షరాలతో అనాల్పార్థాన్ని సృష్టించడంలో మేటి... మహాకవి శ్రీశ్రీ

- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 15:**

ఆల్పాక్షరాలతో అనల్పార్థాన్ని సృష్టించిన మహాకవి శ్రీశ్రీ 43వ వర్ధంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ “ ఆశ మనిషిని బతికిస్తుంది. అక్షరం మనసును కదిలిస్తుంది. తలుచుకుంటే ప్రపంచాన్ని శాసిస్తుంది. ఈ మాటలను అక్షరాలు నిజం చేసి చూపించిన మహాకవి శ్రీశ్రీ అని, శ్రీశ్రీ ప్రముఖ తెలుగు కవి, హేతువాది, నాస్తికుడు, విప్లవ కవిగా, సాంప్రదాయ చందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా ప్రసిద్ధి చెందాడని, మహాప్రస్థానం అతని అత్యంత ప్రజాధరణ పొందిన రచనలలో ఒకటి అని, తెలుగు సాహిత్యంలో మహాప్రస్థానంతో నూతన ఒరవడిని సృష్టించి, అభ్యుదయ విప్లవ కవిత్వానికి ఊపిరి పోసిన ప్రముఖ కవి, గేయ రచయిత శ్రీ శ్రీ అని, ఆయన కలం నుంచి జాలువారిన పాటలు, కవితలు సమాజంలో చైతన్యాన్ని మార్పులు తెచ్చాయని, ఏప్రిల్ 30, 1910న విశాఖపట్నంలో జన్మించారని, చిన్నతనంలోనే తల్లి మరణించడంతో సవతి తల్లి సుభద్రమ్మ గారి వద్ద పెరిగారని, శ్రీశ్రీ వ్యవహారిక భాషోద్యమంలో పాలుపంచుకున్నారని, పాత్రికేయ వృత్తి లోకి అడిగిపెట్టి ఆంధ్రప్రభ పత్రికలో సబ్ ఎడిటర్ గా, ఆకాశవాణిలోనూ పనిచేశారని, చందోబద్ధమైన సాంప్రదాయ పద్యాల నుంచి బయటకు వచ్చి వచన కవిత్వంలో ఆయన రాసిన మహాప్రస్థానం తెలుగు సాహిత్యంలోనే ఒక మైలురాయిగా నిలిచిందని, ‘పాడవోయి భారతీయుడా.. ఆడవోయి ఆంధ్రుడా’ జగమంత కుటుంబం నాది’ తెలుగువీర లేవరా’ వంటి ఎన్నో అద్భుతమైన సినీ గేయాలను అందించారని, సమాజంలో పీడిత వర్గాల అభ్యున్నతికి తన కలాన్ని ఆయుధంగా మలిచిన ఈ మహాకవి జూన్ 15, 1983న తుది శ్వాస విడిచారని, చైతన్య మూర్తి శ్రీశ్రీ సదా చిరస్మరణీయుడు’అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ధర్మపురి బస్టాండ్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- అదనంగా రెండు కొత్త ప్లాట్ ఫామ్‌లు, 13 రూట్లలో కొత్తగా బస్ సౌకర్యం..
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 15**

జగిత్యాల జిల్లా ధర్మపురి బస్టాండ్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆర్టిసి కరీంనగర్ ఈడీ సోలామన్ కరీంనగర్ ఆర్ ఎం రాజు, జగిత్యాల డిపో మేనేజర్ తో కలిసి ధర్మపురి బస్టాండ్ మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అడ్లూరి మాట్లాడుతూ ధర్మపురి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నియోజకవర్గానికి ఐటిఐ తో పాటు డిగ్రీ కళాశాల మంజూరు చేయించామని త్వరలోనే బస్సు డిపో సాధిస్తామని అన్నారు. ధర్మపురి బస్టాండ్ అభివృద్ధికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు నిధులు ఇవ్వడానికి అంగీకరించారని అన్నారు. ధర్మపురి నుండి నిత్యం 4వేల నుంచి 5వేల మంది ప్రయాణికులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రత్యేక నిధులతో బస్టాండ్ లో రెండు కొత్త ప్లాట్ ఫాంలు నిర్మిస్తామని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో భక్తుల సౌకర్యాల కొరకు తాగునీటి తో పాటు శానిటేషన్ పనులు చేయిస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి నుండి వివిధ గ్రామాల ప్రజలకు సౌకర్యంగా ఉండే విధంగా కొత్తగా 13 రూట్లలో బస్సులు నడిపేందుకు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కరీంనగర్ నుండి రాత్రి 8 గంటలకు ప్రత్యేక బస్సు ధర్మపురి వరకు వస్తుందని ఇది చాలామంది ప్రయాణికులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. ఉదయం 8 గంటలకు ధర్మపురి నుండి ప్రత్యేక బస్సు కరీంనగర్ కు నడిపిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ధర్మపురి నియోజకవర్గంలో ప్రయాణికులు బస్సుల కొరకు వేచి చూడకుండా ఆర్టీసీ సేవలు అందజేస్తామని మంత్రి తెలిపారు..




# ఘనంగా అమావాస్య గాయత్రి హోమం

**( గుండేటిరాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 15.**

శ్రీ విశ్వ గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక గాయత్రి జ్ఞాన మందిర్ లో సోమవారం జేష్ఠ మాస సోమావతి అమావాస్య పర్వదినం శుభసందర్భంగా లోక కళ్యాణార్థం గురూజీ కాసం అశోక్ గుప్త, కొమురవెల్లి లక్ష్మీనారాయణ పర్య వేక్షణలో శ్రీ గాయత్రి మహా హోమం ఘనంగా నిర్వహించారు. హోమం లో పాల్గొన్న దంపతులకు వేద పండితుల ఆశీర్వాదం, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అన్న దానం గావించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ అధినేత దంపతులు గుండేటి రాజు, బేబి రాణి, కనపర్తి నాగభూషణం, కటుకం అమర్నాథ్, వనమాల సత్యనారాయణ, సంపత్ , కొమురవేల్లి లక్ష్మీ పాల్గొన్నారు.



# మా భూమి మాకు మాకు ఇప్పించాలంటూ ఫిర్యాదు

**అక్రమ భూమి పట్టా చేసుకున్నా వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని**

**ఎల్లారెడ్డిపేట, జూన్ 15 (ప్రజా తీర్పు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అక్క పెల్లి గ్రామస్తులు ఓ వ్యక్తి అక్రమంగా భూమి చేసుకున్నందున సోమవారం జిల్లా కలెక్టర్ కు ఆ కుటుంబంకు అండగా సర్పంచ్ మాదాసు స్రవంతి, బాబు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. నేదురి దేవయ్య కు చెందిన ఎకరం భూమి అతని తమ్ముడు శ్రీనివాస్ 2006లో అక్రమంగా భూమిని పట్టా చేసుకున్నాడు. అప్పటికి ఎన్ని సార్లు పంచాయతీ చేసిన తన తమ్ముడు శ్రీనివాస్ వినడం లేదని దేవయ్య ఆరోపించాడు. దేవయ్య ఇటీవల చెట్టు పై నుంచి జారిపడి ఆసుపత్రి పాలయ్యాడని ఆయన ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో ఉన్న ఎకరం భూమి అమ్మి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించాలని వారి నలుగురు కూతుర్లు ఆవేదన వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో ఫిర్యాదు చేశారు. అనంతరం సిరిసిల్ల లో కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో కలెక్టర్ కు నలుగురు కూతుర్లతో సహా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వెళ్లి మాభూమి మాకు ఇప్పించాలంటూ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

# లోకకళ్యాణార్థం సంపూర్ణ క్రమ యజుర్వేద హవనంకు హాజరైన చల్మెడ

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా)జూన్ 14**



వేములవాడలో లోక కళ్యాణార్థం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో శ్రీ అభినవ విద్యాతీర్థ సదనంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ క్రమ యజుర్వేద హవనంకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు హాజరు కాగా వారికి వేద పండితులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వచనం గావించారు. వారి వెంట బ్రాహ్మణ నిత్యన్నదాన సత్ర గౌరవ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బుడంగారి మహేష్, పట్టణ మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, గోలి మహేష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, లైసెట్టి మల్లేశం, పబ్బ మహేష్, రాధాకిషన్ రావు, సుంకపాక రాజు, అల్లాడి శ్రీనివాస్, పసుల అంజి, గోపు మధు, తదితరులు ఉన్నారు.

# ఓట్లు తొలగించడానికి బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది

- బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలి..
- ఓటర్లను కాపాడే బాధ్యత మీదే..
- అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా..
- మాజీ మంత్రులపై మరో మారు మంత్రి అడ్లూరి ఫైర్..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 15**



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా నుండి ఓట్లు తొలగించి అధికారంలోకి రావడానికి కుట్ర చేస్తుందని ఈ కుట్రను భగ్నం చేయాల్సిన బాధ్యత బూత్ లెవల్ పోలింగ్ ఏజెంట్లపై ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) పై ధర్మపురి నియోజకవర్గ బూతు లెవెల్ పోలింగ్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమం సోమవారం ధర్మపురి లోని ఎస్ హెచ్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతుందని అన్నారు. ఇందులో భాగంగా ఇటీవల వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో ఓటర్లను తొలగించడమే ఎందుకు ఉదాహరణ అని మంత్రి అన్నారు. బీజేపీ చేపట్టిన ఓట్ల తొలగింపు కుట్రను అడ్డుకోవడానికి రాహుల్ గాంధీ గారి ఆధ్వర్యంలో బూత్ స్థాయిలో పోలింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చి ఓట్లు కాపాడాలని ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలో బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని 269 పోలింగ్ బూతుల పరిధిలో 2.37లక్షల ఓటర్లు ఉన్నట్లు మంత్రి వివరించారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలంటే బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటు నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఈనెల ఓటర్ల వద్దకు వచ్చే బూత్ లెవెల్ పోలింగ్ అధికారులకు అన్ని రకాల సమాచారం అందజేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. మాజీ మంత్రులు జీవన్ రెడ్డి కొప్పుల ఈశ్వర్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి అడ్లూరి మరో మారు స్పందించారు. ఇద్దరు నాయకులు అబద్దాలతో కాంగ్రెస్ పార్టీని బలహీనం చేయాలని చూస్తున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. మాజీ మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఉందని అన్నారు. వడ్ల కొనుగోలు, ఇసుక రవాణాలో తాను అవినీతికి పాల్పడ్డట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తానని మంత్రి అడ్లూరి మరో మారు సవాలు విసిరారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి లాగా తాను నాయకులను వర్గాలుగా విభజించి మాట్లాడడం తనకు తెలియదని అన్నారు. ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా నిలుస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎలాంటి కక్ష సాధింపులు లేకుండా ముందుకు సాగుతున్నానని సోషల్ మీడియాలో కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని నాయకులు, కార్యకర్తలకు మంత్రి అడ్లూరి పిలుపునిచ్చారు.

**ఇంటింటికి తిరిగి ఓటు హక్కును కాపాడాలి.. రుద్ర సంతోష్ కుమార్..**

ధర్మపురి నియోజకవర్గంలోని బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు ఇంటింటికి తిరిగి ప్రతి ఓటును కాపాడి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ఇచ్చిన హక్కును అందరు ఉపయోగించుకునే విధంగా కృషి చేయాలని ఏఐసిసి జనరల్ సెక్రెటరీ రుద్ర సంతోష్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గంలో 2.37 లక్షల మంది ఓటర్లు ఉండగా ఇందులో 43 వేల ఓట్లు ఓట్లుగా ఉన్నాయని 47 వేల ఓట్లు అనుమాలిస్ ఓట్లుగా ఉన్నాయని సంతోష్ తెలిపారు. నియోజకవర్గంలో దాదాపు 90వేల ఓట్లు ప్రమాదంలో ఉన్నాయని ఈ ఓట్లను కాపాడాల్సిన బాధ్యత బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్ పై ఉందని అన్నారు. ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల 25వ తేదీ వరకు ప్రతి ఇంటికి బూతు లెవెల్ పోలింగ్ ఆఫీసర్ వస్తారని ఓటర్ కు సంబంధించిన అన్ని రకాల పత్రాలను అందజేయాల్సిన బాధ్యతను బూత్ లెవెల్ పోలింగ్ ఏజెంట్లు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి తో పాటు ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వివిధ గ్రామాల సర్పంచులు మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 15**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన కావేరి శోభ తన పేరు ఇందిరమ్మ మొదటి జాబితాలో వచ్చిందని, ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సెగ్గెం ప్రసాద్ ఎస్.సి. కులానికి చెందిన నిరుపేద అయిన తనకు జీవనాధారంగా ఆటో, రెండు పడక గదుల ఇల్లు అందజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూరు మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన కట్ల పోసక్క, కట్ల పోచం లు గ్రామ శివారులో చేపట్టిన అక్రమ కల్వర్టు నిర్మాణంలో తమ భూమి ఆక్రమణ జరుగుతుందని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ కు చెందిన సత్యనారాయణ రావు తనకు జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో గల భూమి గోదావరి నీటిలో మునిగిందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని దేవాపూర్ కు చెందిన కాంపెలి వెంకటేశం తన కుమారుడికి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన కళ్యాణి తనకు గృహజ్యోతి, గ్యాస్ రాయితీ పథకాలు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ను సత్కరించిన జిల్లా ఎస్పీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 15(ప్రజాతీర్పు )**

హోంగార్డ్ ఆర్గనైజేషన్లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి సోమవారం పదవీ విరమణ పొందిన ఇందాల్ సింగ్ హోంగార్డును జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల శాలువ,పూల మాలలతో ఘనంగా సత్కరించారు. 37 సంవత్సరాలు హోంగార్డ్ ఆర్గనైజేషన్ లో సేవలను అందించి పదవీ విరమణ పొందిన హోంగార్డ్ సేవలు అమోఘం అన్నారు. వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన అనంతరం అశేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన తర్వాత ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. దైనందిన కార్యక్రమాలలో భాగంగా వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, ఏ.ఓ యూనస్ అలీ, ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్ పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యునిగా గిన్నెల శ్రీకాంత్ నియామకం

**కోరుట్ల జూన్ 15 (ప్రజాతీర్పు)**

భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యవర్గ సభ్యునిగా కోరుట్లకు చెందిన బీజేపీ నాయకుడు గిన్నెల శ్రీకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వై. అనూప్ రావు నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, గిన్నెల శ్రీకాంత్ పార్టీకి సీనియర్ నాయకుడిగా సేవలందిస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధికి మరింత చురుకుగా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతనంగా నియమితులైన గిన్నెల శ్రీకాంత్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా కార్యవర్గ సభ్యునిగా అవకాశం కల్పించిన ధర్మపురి అర్వింద్, జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసన్, జిల్లా ఉపాధ్యక్షుడు తుక్కారం గౌడ్, రాష్ట్ర నాయకులు ఏలేటి నరేందర్ రెడ్డి, రుద్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్, బీజేపీ మరియు బీజేవైఎం నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, మ్యాకల గణేష్, గందే నవీన్, మాడవేణి నరేష్, కోరుట్ల మండల అధ్యక్షుడు అంబల్ల సుదర్శన్, సంకు నరేందర్, బోలిశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఎన్నారై తోట సత్యం చేయూత

### 50 వేల ఆర్థిక సహాయం అందజేత

**రామడుగు, జూన్ 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు గ్రామానికి చెందిన అమెరికాలో స్థిరపడిన ఎన్నారై తోట సత్యం మరోసారి తన సేవా హృదయాన్ని చాటుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా స్వగ్రామానికి చెందిన పేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం అందిస్తూ వస్తున్న తోట సత్యం తాజాగా పలువురు అనారోగ్య బాధితులకు ఆర్థిక సహాయం అందించారు. రామడుగు గ్రామానికి చెందిన దామెర మల్లవ్వ, కూన అంజవ్వ, ఉత్తమ్ నాంపల్లి, లొంకోజు రాములు, వేముల గంగమ్మ, వేముల భాగ్య, మామిడి పద్మ, మహమ్మద్ సనా, ఈగ నర్సయ్య తదితరులు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య ఖర్చులు, కుటుంబ అవసరాలు తీర్చుకోవడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పరిస్థితిని తెలుసుకున్న మాజీ వార్డు సభ్యులు సముద్రాల శ్రీనివాస్ ఈ విషయాన్ని ఎన్నారై తోట సత్యం దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మానవతా దృక్పథంతో రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సహాయాన్ని సముద్రాల శ్రీనివాస్, చందా అనిల్, కర్నె శ్రీనివాస్, రామడుగు అశోక్ల చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నప్పటికీ స్వగ్రామ ప్రజల కష్టాలను గుర్తించి, అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాల ద్వారా అండగా నిలుస్తున్న తోట సత్యం సేవలు అభినందనీయమని అన్నారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం ద్వారా ఆయన గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. సహాయం అందించిన తోట సత్యంకు బాధిత కుటుంబాలు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## నిర్మల్ పోలీస్...మీ పోలీస్

- బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం
- గ్రీవెన్స్ డే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం
- జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 15(ప్రజాతీర్పు ):**

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

## రామడుగు మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల నియామకం

**రామడుగు, జూన్ 15 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మోడల్ స్కూల్లో 2026,27 విద్యా సంవత్సరానికి సంబంధించి గంటల ప్రాతిపదికన (హెచ్ బి టి) బోధన చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఆదేపు మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. హిందీ సబ్జెక్టుకు 2 పోస్టులు ఖాళీగా ఉండగా, అభ్యర్థులు పీ.జీ, బీఈడీతో పాటు టెట్ ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. అలాగే ఎకనామిక్స్ సబ్జెక్టుకు ఒక పోస్టు ఖాళీగా ఉందని, పీ.జీ ఎకనామిక్స్‌తో పాటు బీ.ఈడీ అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. పై అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 16వ తేదీలోపు పాఠశాలలో సమర్పించాలని కోరారు. అభ్యర్థుల ఎంపికకు ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.18,100 గౌరవ వేతనం అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ తెలిపారు.



## కాంగ్రెస్ - బీజేపీ కుమ్మక్కుతో బీఆర్ఎస్ నాయకులపై దాడులు ఖండనీయం

- పుప్పాల భాస్కర్, GHMC డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

**కుత్బుల్లాపూర్, జూన్ 15( ప్రజా తీర్పు)**

నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు కుమ్మక్కై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులపై భౌతిక దాడులు చేయడం అత్యంత దురదృష్టకరమని గ్రేటర్ మున్సిపల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తీవ్రంగా ఖండించారు. నెహ్రూ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిరోజ్ కి 219 సర్వే నంబర్‌లో గత 30 సంవత్సరాలుగా ఉన్న సొంత భూమికి సంబంధించి వాస్తవాలను పక్కనపెట్టి, తప్పుడు సర్వే నంబర్లను సృష్టించి ప్రభుత్వ భూమిగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. కొందరు రాజకీయ నాయకులు అధికారులను తప్పుదారి పట్టిస్తూ బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేసే కుట్రకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొందరు బీజేపీ నాయకులకు బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందని, అదే వారికి జీవనోపాధిగా మారిందని విమర్శించారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా వాస్తవాలను పరిశీలించి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య మాత్రమేనని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమైన ఈ ఘటనపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జయవరం వద్ద రోడ్డు ప్రమాదం/ యువకుడు అక్కడికక్కడే మృతి

**(నారుకట్ల మధు ప్రజాతీర్పుదినపత్రిక రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,) జూన్ 16**



వేములవాడ పట్టణ శివారులోని జయవరం వద్ద సోమవారం మధ్యాహ్నం జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కరీంనగర్ సమీపంలోని రేకుర్తి గ్రామానికి చెందిన దానే రమేశ్ (30) తాపీ మేస్త్రీగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం వేములవాడ శివారులోని జయవరం వద్ద అతను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని, ఎదురుగా వచ్చిన టాటా ఏస్ వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రమేశ్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## పేకాట స్థావరాలపై మెరుపు దాడి ఎస్సై లక్ష్మారెడ్డి

### నగదు తో పాటు 5 మొబైల్స్, 5 బైక్స్ స్వాధీనం

**హుస్నాబాద్ జూన్ 15 ప్రజాతీర్పు**



హుస్నాబాద్ మండలం పోతారం ఎస్ మరియు మాలపల్లి గ్రామాలలో పేకాట ఆడుతున్న స్థావరాలపై ఎస్సై లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు చాకచక్యంగా జూదరులను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. రెండు బ్యాచ్లు కూడా మామిడి తోటలో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించడం గమనార్హం. కాగా ఈ దాడుల్లో పోతారం పేకాట స్థావరంలో జూదరుల నుండి రూ.39,040 నగదు స్వాధీనపరచుకోగా 5 మొబైల్స్,5 బైకులు సీజ్ చేశారు. అలాగే మాలపల్లి లో పేకాట ఆడిన జూదరుల నుండి రూ.18,340 నగదు,4 మొబైల్స్ సీజ్ చేశారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి నిందితులను పట్టుకోవడంలో కానిస్టేబుల్స్ ఎన్. సంపత్, నరేష్, మహేందర్,సంజీవ్, శివ కృష్ణ పాల్గొన్నారు.

# నర్సంపేట వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆధ్వర్యంలో పాలడుగుల రవి జన్మదిన వేడుకలు

**నర్సంపేట జూన్ 15 ప్రజా తీర్పు**



నర్సంపేట వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు ఈదుల కృష్ణ , ఫౌండర్ శ్రీ భూక్య వెంకన్న ఆధ్వర్యంలో 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, నిజం న్యూస్ నర్సంపేట ఆర్సీ ఇన్‌చార్జ్, యూనియన్ సహాయ కార్యదర్శి పాలడుగుల రవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అత్యవసర వైద్య సేవల రంగంలోనూ, జర్నలిజం రంగంలోనూ ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలలో యూనియన్ అధ్యక్షుడు ఈదుల కృష్ణ, ఫౌండర్ భూక్య వెంకన్న, నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా, జాఫర్, అమరేందర్ తదితరులు పాల్గొని రవి కి శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రికి వినతి

(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 15




13-14 తేదీ లలో మంచిర్యాల జిల్లా కేంద్రానికి పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టివిక్రమార్క గారికి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినట్టు ఈరోజు న మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య వివరించారు . ప్రధాన డిమాండ్ లైన జూవీ=వా హెల్త్ కార్డు ను 8 లక్షల నుంచి 25 లక్షల వరకు పెంచాలని , పెరిగిన గ్రాడ్యూటీ సీలింగ్ 20 లక్షలు 2017 నుండి చెల్లించాలని , గత 25 సంవత్సరాల నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ పెంచే విధంగా కృషి చేయాలని, అర్హులైన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేసి వృద్ధాప్యం లో ఆర్థిక బరోడా కల్పించాలని , తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ప్రయోజనాలను విశ్రాంత ఉద్యోగులకు అందేలా చేయాలని , సొంత గృహాలు లేని విశ్రాంత ఉద్యోగులకు ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని, సింగరేణి లో మారు పేర్లను వెంటనే సరి చేయాలని, ఏరియా హాస్పిటల్ లలో గోల్డెన్ షేక్ పెట్టుకున్న విశ్రాంత ఉద్యోగులకు బీపీ , షుగర్ తదితర వ్యాధులకు సంబంధించిన మందు గోలీలను ప్రతి నెల ఇవ్వాలని , ఖాళీగా ఉన్న సింగరేణి కోటర్లను విశ్రాంత ఉద్యోగులకు కేటాయించాలని తదితర డిమాండ్ లను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఈరోజు జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి గారిని వినతి పత్రం ద్వారా కోరడం జరిగిందని తెలియజేశారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య , ఉపాధ్యక్షులు ఏ గంగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటం లక్ష్మణ్ , నాయకులు జె రాజన్న , జి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు .



## దండు సారయ్య జన్మదిన వేడుకల మధ్య ఘనంగా ముగిసిన రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలు

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 15

ఇల్లందు :13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య జన్మదిన వేడుకల మధ్య వెంకట్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, విబిసిసి సహకారంతో సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన తెలంగాణ--ఆంధ్ర రెండు రాష్ట్రాల స్థాయి డాన్స్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా దండు సారయ్యను భారీ కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించారు. వందలాది మంది కళాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలకు దండు సారయ్య చేతుల మీదుగా నగదు బహుమతులు, షీల్డులు, సర్టిఫికెట్లు అందజేశారు. సీనియర్స్ గ్రూప్ విభాగంలో నాచురల్ నవీన్ టీమ్ (వరంగల్), ఎంజే అశోక్ టీమ్ (మణుగూరు) ప్రథమ బహుమతి, కళ్యాణ్ టీమ్ (భూపాలపల్లి) ద్వితీయ బహుమతి, గణేష్ టీమ్ (భూపాలపల్లి) తృతీయ బహుమతి సాధించగా, జూనియర్స్ గ్రూప్ విభాగంలో వనపర్తి టీమ్ ప్రథమ, ఎంజే అశోక్ టీమ్ (మణుగూరు) ద్వితీయ, ప్రసంగి టీమ్ (జమ్మికుంట), బిట్ బిట్ ప్రశాంత్ టీమ్ (గోదావరిఖని) తృతీయ బహుమతులు పొందాయి. సీనియర్ సోలో విభాగంలో అభి (విశాఖపట్నం) ప్రథమ, పరమేష్ కుమార్ (హైదరాబాద్) ద్వితీయ, లాస్య (జమ్మికుంట) తృతీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా దండు సారయ్య మాట్లాడుతూ యువ కళాకారులను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కళలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆకుల లక్ష్మి, పబ్బోలు స్వాతి కిరణ్, పింగళి అనన్య నరేష్, ఓంగూరి శ్రీనివాస్, దాసరి గోపాలకృష్ణ, రవి నాయక్, కడారి నటరాజ్ పాల్గొనగా, సర్వేశ్ మాస్టర్, రమేష్ మాస్టర్, ప్రభురాజు మాస్టర్, నవ్య మౌనికమాస్టర్ నాయ్యనిర్ణతలుగా వ్యవహరించారు. వెంకట్ డాన్స్అకాడమీవ్యవస్థాపకుడు కడారి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సాయి మాస్టర్, శ్రీకాంత్ మాస్టర్, శేఖర్ మాస్టర్, రాజేష్ మాస్టర్, సాయి కిరణ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల రాజకీయాల్లో కాసాని నాగశేష పద్మ ప్రత్యేక ముద్ర

- ప్రజాసేవతో గుర్తింపు.. మండల ప్రజల పాలిట ఆపద్బాంధవిగా మహిళా నాయకురాలు

భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 15,(ప్రజా తీర్పు )




అశ్వారావుపేట మండల రాజకీయాల్లో కాసాని నాగశేష పద్మ తనదైన శైలిలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా ఆమె ప్రజల మన్ననలు పొందుతున్నారు.రాజకీయ నాయకురాలిగానే కాకుండా సామాజిక సేవకురాలిగా కూడా ఆమె పేరు మండలవ్యాప్తంగా వినిపిస్తోంది. మండలంలోని పేదలు, నిరుపేద కుటుంబాలు, విద్యార్థులు, వృద్ధులు మరియు ఆపదలో ఉన్న వారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆమె సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా స్పందిస్తూ అండగా నిలవడంతో ప్రజలు ఆమెను ఆపద్బాంధవిగా అభివర్ణిస్తున్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించడం, అవసరమైన చోట సహాయం అందించడం వల్ల ఆమెకు మంచి ఆదరణ లభిస్తోంది.

### బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం

బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న కాసాని నాగశేష పద్మ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. వర్గ విభేదాలకు తావులేకుండా అందరినీ కలుపుకుని ముందుకు సాగుతూ... పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. కార్యకర్తల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులతో పార్టీ నిబంధనలకు లోబడి సమన్వయం కొనసాగిస్తూ పార్టీ విస్తరణకు కృషి చేస్తున్నారు. ప్రజలకు మరింత దగ్గర కావడం, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో బలోపేతం చేయడంలో ఆమె చురుకైన పాత్ర పోషిస్తున్నారని పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. అశ్వారావుపేట మండలంలో ప్రజాసేవ, పార్టీ అభివృద్ధి అనే రెండు లక్ష్యాలతో ముందుకు సాగుతున్న కాసాని నాగశేష పద్మ భవిష్యత్‌లో మరింత కీలక నాయకురాలిగా ఎదిగే అవకాశాలు ఉన్నాయని స్థానిక రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ప్రజలకు సేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని చెబుతూ ఆమె కొనసాగిస్తున్న కార్యక్రమాలు మండలంలో చర్చనీయాంశంగా మారాయి.

## జాబ్ అప్లికేషన్ ఫీజును తగ్గించాలి - బీసీ సమాజ్ డిమాండ్

(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూన్ 15



తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు గట్టి షాక్ ఇస్తూ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లకు దరఖాస్తు ఫీజును భారీగా పెంచిన నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో సుమారు రూ.200గా ఉన్న దరఖాస్తు ఫీజును ఏకంగా రూ.1000కు పెంచడం నిరుద్యోగ యువతపై అదనపు ఆర్థిక భారం మోపినట్లేనని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నుంచి ఒక్క పైసా కూడా తీసుకోబోమని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు అధిక ఫీజులు విధించడం ద్వారా నిరుద్యోగ యువతను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం వేలాది మంది నిరుద్యోగ యువకులు హాస్టళ్లలో, అద్దె గదుల్లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, కుటుంబాలపై ఆధారపడి లేదా అప్పులు చేసి చదువుకుంటున్న వారికి ఈ ఫీజుల పెంపు మరింత భారంగా మారిందని తెలిపారు. ఒకే అభ్యర్థి అనేక ఉద్యోగ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి ఉండటంతో, ప్రతి దరఖాస్తుకు రూ.1000 చొప్పున చెల్లించడం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. అందువల్ల నిరుద్యోగుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే పెంచిన జాబ్ అప్లికేషన్ ఫీజును తగ్గించాలని, నిరుద్యోగులకు అనుకూలమైన విధానాలను అమలు చేయాలని నరెడ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలి

- ప్రజావాణిలో జోనల్ కమిషనర్‌కు వినతి
- పర్యావరణ సామాజిక వేత కోలా రవీందర్

సూరారం, జూన్ 15 (ప్రజా తీర్పు)



గతంలో తవ్విన ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలని పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు అత్యంత అవసరమని, అవి లేకపోతే భవిష్యత్తులో మూడు వేల అడుగుల లోతులో బోర్లు వేసినా నీరు లభించే పరిస్థితి ఉండదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా సీసీ రోడ్లు నిర్మించడంతో నేలలోకి వర్షపు నీరు ఇంకే అవకాశం తగ్గిపోయిందన్నారు. మున్సిపాలిటీగా ఉన్న సమయంలో వందలాది ఇంకుడు గుంతలు తవ్వినట్లు గుర్తు చేస్తూ, సూరారం కాలనీలోని రామ్‌లీలా మైదానం ఎదురుగా తవ్విన భారీ ఇంకుడు గుంతలను మట్టితో పూడ్చివేశారని తెలిపారు. అలాంటి గుంతలు సర్కిల్ పరిధిలో అనేక ప్రాంతాల్లో ఉన్నాయని, వాటిని గుర్తించి పునరుద్ధరించాలని కోరారు. ఇంకుడు గుంతలు లేని అపార్ట్‌మెంట్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వర్షపు నీరు బయటకు వెళ్లకుండా ప్రతి అపార్ట్‌మెంట్‌లో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. నిబంధనలు పాటించని అపార్ట్‌మెంట్‌లకు మెట్రో వాటర్ కనెక్షన్లు నిలిపివేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వారాంతపు సంతలు, ఫంక్షన్ హాళ్లు, హోటళ్లలో నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ ఇస్తరాకుల వినియోగాన్ని నిషేధించాలని కోరుతూ గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన జోనల్ కమిషనర్ మరియు గాజులరామారం ఉప కమిషనర్, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులకు వెంటనే నోటీసులు జారీ చేసి నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు, ఇస్తరాకుల వినియోగాన్ని నియంత్రించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి అఖిల్, భాషా భాయ్, అనీఫ్, విక్రమ్ రెడ్డి, తిరుమల కాలనీ అధ్యక్షుడు, కార్యదర్శి పాల్గొన్నారు.

## నర్సంపేట ఆంధ్రప్రభ రిపోర్టర్ సత్యం ఆర్సి ఇంచార్జ్ ను పరమర్శించిన టి పి సి సి సభ్యులు పెండెం రామనంద్

నర్సంపేట జూన్ 15 ప్రజా తీర్పు



గత కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి చేతిలో దాడికి గురైన ఆంధ్రప్రభ ఆర్సి ఇంచార్జ్ పాలంచ సత్యనారాయణని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించిన టి పి సి సి సభ్యులు పెండెం రామానంద్ వారి వెంట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి,కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి,ముత్తినేని వెంకన్న,కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు దేవోజు హేమంత్,ఉప్పల శాలూమ్,చీకటి శివమణి,బైకానీ రాకేష్,అభి తదితరులు పాల్గొన్నారు.




## వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై అందించాలి

- ప్రభుత్వం కొనుగోలుచేసిన మొక్క జొన్న డబ్బులు తక్షణమే చెల్లించాలి
- అఖిలభారత ఐక్య రైతు.ఏ ఐ యు కె ఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 15

ఇల్లందు :అఖిలభారత ఐక్య రైతు సంఘం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన ఎరువుల ధరలను తగ్గించాలని వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందించాలని ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న డబ్బులను తక్షణమే చెల్లించాలని బ్యాంకు రుణాలను రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని ఇల్లందు మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అగ్రికల్చర్ ఆఫీసర్ కి సమర్పించారు తధానంతరం జరిగిన సభకు మండల అధ్యక్షులు జూకంటి గాంధీ వహించగా జిల్లా అధ్యక్షులు బుర్రవెంకన్న. డివిజన్ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య. మండల కార్యదర్శి బండారి సత్యంలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకమందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని కొత్త రుణాలు అందిస్తామని రైతులకు వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై అందిస్తామని ఎన్నో వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం రైతులకు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది రైతు భరోసా కూడా చెల్లించని పరిస్థితి నెలకొని ఉంది ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన మందు కట్టుల ధరలను తగ్గించాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్నల డబ్బులు తక్షణమే చెల్లించాలని వ్యవసాయ సీజన్ స్టార్ట్ అయింది రైతుల చేతులో చిల్లిగవ్వలేని పరిస్థితి విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ప్రభుత్వం రైతుబంధు మొక్కజొన్న కొనుగోలు డబ్బులను చెల్లించాలని వాళ్లు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు. వజ్జా వీరభద్రం.ఏలూరుశాంతారావు. సువర్ణపాక ధర్మయ్య. మోడం రాంబాబు. బండి నారాయణ. గాదె సత్యనారాయణ. భూక్య పాష .కుంజసమ్మయ్య. గూగు లోతు బద్రు. ఇస్లావత్ కోటేష్. చాట్ల వెంకన్న. చిత్తలూరి బాలస్వామి. భూక్య బద్రు. బానోతు వీరన్న. అజ్మీరా సక్రాం. అజ్మీర రాంజీ. చందవత్ బాలు .కాంపాటి వెంకన్న. తేలే లక్ష్మయ్య. గడ్డం రవి. తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా ఆహార భద్రతపై తనిఖీలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్,ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 15



జిల్లా వ్యాప్తంగా ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆహార భద్రతపై జిల్లా స్థాయి సలహా కమిటీ (డీఎల్ఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఆహార భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

### 15 రోజులకొకసారి కార్యాచరణ ప్రణాళిక, ప్రత్యేక నిఘా

ప్రతి పదిహేను 15 రోజులకు ఒకసారి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సమర్పించాలని ఆదేశించారు. వినియోగదారులకు స్వచ్ఛమైన పాలు అందేలా పాలు, పాల ఉత్పత్తుల విక్రయదారులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిత్యవసర పాలు, నూనెలు, మాంసం, గుడ్లు, స్వీట్లు, మరియు సిద్ధం చేసిన ఆహార పదార్థాలపై నిఘా పెంచి, నమూనాల సంఖ్యను పెంచాలని ఆదేశించారు.

### జాతీయ రహదారిపై దాడులు:

65వ జాతీయ రహదారిపై ఉన్న హోటళ్లు, దాబాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి ఆహార నాణ్యతను పరిశీలించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గతంలో కేసులు నమోదైన వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో శిక్షణపాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే వారికి, చిన్న పిల్లలకు ఆహారం అందించే అంగన్వాడీ కార్యకర్తలకు దశలవారీగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు సైతం ఆహార భద్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పాఠశాలల్లో ఆహార వస్తువుల నిల్వ, భద్రతకు సంబంధించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమాజానికి హానికరమైన నిషేధిత గుట్కా, పొగాకు ఉత్పత్తుల తయారీ, నిల్వ, రవాణా మరియు అమ్మకాలపై ఆహార భద్రత, పోలీస్, మరియు ఆరోగ్య శాఖలు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

### ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ తప్పనిసరి

ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 ప్రకారం జిల్లాలోని చిన్న, పెద్ద ప్రతి ఆహార వ్యాపార నిర్వాహకుడు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు. వినియోగదారుల్లో చైతన్యం తేవడమే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ వాహనం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కల్తీ ఆహారంపై ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజారోగ్య పరిరక్షణకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కల్తీ ఆహారం లేదా నిబంధనల ఉల్లంఘనలను గుర్తిస్తే గూగుల్ ప్లే స్టోర్ లోని ఫుడ్ సేఫ్టీ కనెక్ట్ యాప్ ద్వారా గానీ, లేదా జిల్లా ఆహార భద్రతా కార్యాలయం 9133291926, జిల్లా కలెక్టరేట్ కార్యాలయం 08684-222666, రాష్ట్ర ఆహార భద్రతా హెల్ప్‌లైన్ 9100105795, 040-21111111 హెల్ప్‌లైన్ నంబర్ల ద్వారా గానీ ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో వెంకటరమణ, డిటిడిఓ శంకర్, ఎస్సి డిడి దయానందరాణి,డిఐఓ కోటి రత్నం డిడబ్ల్యూఓ, నరసింహారావు ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు

**కూకట్పల్లి, జూన్ 15(ప్రజాతీర్పు)**

కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులుమందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు మరియు స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ స్వయంగా మందలపు సాయిబాబు చౌదరి కి బొకే అందజేసి, శాలువాతో



సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ,మందలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి"లిలి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ సంఘాల నాయకులు మందలపు సాయిబాబు చౌదరి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.



## అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 15 :**

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకటరెడ్డి ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ముత్తారం మండలం లక్కారం గ్రామపంచాయతీకి చెందిన వీరగొని రాజేశం, మచ్చుపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 79లో తాను చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ఎకరం 33 గుంటల వ్యవసాయ భూమికి సంబంధించి రెవెన్యూ రికార్డుల్లో ఉన్న తప్పులను సరిచేసి, పునఃసర్వే నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. దీనిపై ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారికి నివేదిక పంపిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఓదుల గ్రామపంచాయతీ పరిధిలో మంజూరైన ప్రీ-ప్రైమరీ స్కూల్ కేంద్రాన్ని హైస్కూల్ ప్రాంగణానికి మార్చాలని గ్రామ సర్పంచ్ కనకిరెడ్డి సతీష్ వినతిపత్రం సమర్పించారు. ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన కొత్తపల్లి సమ్మక్క, తమ ఇంటి వెనుక భాగంలో కోత్వాల్ వెంకటేష్ అక్రమంగా సరిహద్దుల్లోకి చొరబడుతున్నారని ఫిర్యాదు చేస్తూ న్యాయం చేయాలని కోరారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రామగుండం మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. పెద్దపల్లి పట్టణంలోని ప్రగతినగర్‌కు చెందిన కొండా రమాదేవి, గృహ జ్యోతి పథకం కింద లబ్ధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దరఖాస్తును సంబంధిత ఎంపీడీఓకు పంపించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించారు. అధికారులు ప్రజల వినతులపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి స్పష్టం చేశారు.

## మున్సిపాలిటీ కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎం.ఎఫ్.సి రెస్టారెంట్ యజమానిని వెంటనే అరెస్టు చేయాలి

- సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపూ అమరేందర్.

**నర్సంపేట జూన్ 15 ప్రజా తీర్పు**




వరంగల్ జిల్లా నర్సంపేట మునిసిపాలిటీ పరిధిలో గ్రామపంచాయతీ పక్కల గల ఎం.ఎఫ్.సి రెస్టారెంట్ యజమాని పెండ్యాల యాదగిరి అహంకారంతో మునిసిపాలిటీ కార్మికులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తన సొంత మరుగుదొడ్లను సైతం కడగాలి రా అంటూ బూతులు తిట్టడం దళిత బిడ్డలను అవమానించడమేనని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే ఆ యజమానిని వెంటనే అరెస్టు చేసి దళిత బిడ్డలైన మున్సిపాలిటీ కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని గూడెపు అమరేందర్ అధికారులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులను డబ్బున్న దాన్ని అహంకారంతో ఇష్టానుసారంగా మాట్లాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యవాదులైన ఆయా పార్టీల నాయకులు కూడా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు!..మున్సిపాలిటీ కార్మికులు ఒకరి సొత్తు కాదని ప్రజలందరి కి అందుబాటులో ఉంటూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉన్నాయంటే అది వాళ్ళ పని తనము వల్లే అని మరువకూడదు. కార్మికులు వారి పై అధికారుల సలహా మేరకే పని చేస్తారు, కానీ రెస్టారెంట్ ముందున్న బ్యానర్ బోర్డును తొలగించారని వారిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం హేమమైన చర్య అని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ రెస్టారెంట్ యజమాని రాత్రి 11 గంటల వరకు నిర్వహిస్తాడనీ, రెస్టారెంట్ ముందు వాహనాలు ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తూ రహదారి వెంట పోయేవారికి ఇబ్బందులు కలిగేలా చేయడం ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు గురి చేయడం అహంకారపు మాటలు మాట్లాడడం చేస్తారని పలువురు చర్చించుకోవడం జరుగుతుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన చెప్పిందే జరిగింది. ఇప్పుడు కూడా ఆయన చెప్పిందే జరుగుతుంది నేను బిఆర్ఎస్ లీడర్ ను నన్నేం చేస్తారు?.. ఎవడితో చెప్పుకుంటావో చెప్పుకో పో !..ఇవే మాటలు ఈ అహంకారం మాటలు తగ్గాలంటే ఇతనిపై తగిన చర్యలు చేపట్టేలా ప్రస్తుత పాలకులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# మసాయిపేటలో 'మండల వ్యాప్తంగా మట్టి' మాఫియా దందా!





- రాత్రి వేళల్లో జేసీబీలు, పొక్లెయిన్లతో తవ్వకాలు.. టిప్పర్లతో తరలింపు
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి.. పట్టించుకోని అధికార యంత్రాంగం
- చెరువులు, కుంటలు, అసైన్డ్ భూములు వీళ్ళ టార్గెట్

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూన్ 15**

పగలు నిశ్శబ్దంగా ఉంటూ చీకటి పడగానే మసాయిపేట పరిసర ప్రాంతాల్లో మట్టి మాఫియా కోరలు చాస్తోంది. మైనింగ్ నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి,అధికారుల కళ్లుగప్పి రాత్రివేళల్లో అక్రమ మట్టి దందాను 'మూడు పువ్వులు ఆరు కాయాలు'గా సాగిస్తోంది. స్థానిక చెరువులు, గుట్టలు, ప్రభుత్వ అసైన్డ్ భూములే లక్ష్యంగా సహజ సంపదను కొల్లగొడుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి దాటిన తర్వాత జేసీబీలు, పొక్లెయిన్లతో తవ్వకాలు జరుపుతూ, వందలాది టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ కాసులను వాటాలు వేసుకొని పంచుకుంటున్నారు .

**. రియల్ ఎస్టేట్ వెంచర్లకే సరఫరా!**

వేసవి కాలంలో చెరువులు అడుగంటడం, ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాల్లో నీరు తగ్గడంతో అక్రమార్కుల పని మరింత సులువైంది. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, లీజులు లేకపోయినా దర్జాగా వేలాది క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వేస్తున్నారు. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున 5 గం ఇలా తవ్విన సారవంతమైన నల్లమట్టి, మొరం, గ్రావెల్‌ను భారీ ధరకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు, ప్రైవేట్ పెద్ద నిర్మాణాలకు విక్రయిస్తున్నారు. దూరాన్ని బట్టి ఒక్కో టిప్పర్ మట్టిని రూ. 3,000 నుండి రూ. 10,000 వరకు విక్రయిస్తూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. తద్వారా ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలను పూర్తిగా ఎగ్గొడుతూ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు.

**మితిమీరిన ఓవర్ లోడుతో. పొంచివున్న ప్రమాదాలు**

పరిమితికి మించి ఓవర్‌లోడ్ మట్టిని నింపుకుని రాత్రివేళల్లో గ్రామాల్లోని రహదారులపై ఈ భారీ వాహనాలు అతివేగంతో దూసుకెళ్తున్నాయి. దీనివల్ల గ్రామీణ బీటీ రోడ్లు పూర్తిగా ధ్వంసమవుతున్నాయి. చీకట్లో అతివేగంగా ప్రయాణించే ఈ వాహనాల వల్ల ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని, రాత్రి వేళల్లో పొలాల లోకి వెళ్లి రైతులు, వాహనదారులు భయపడాల్సి వస్తోందని స్థానిక గ్రామాల ప్రజలు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారం?**

ఈ అక్రమ తవ్వకాలపై స్థానిక ప్రజలు, రైతులు రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా స్పందన కరువైందనే ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లే మట్టి మాఫియా మరింతగా రెచ్చిపోతోందని గ్రామస్తులు మండిపడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అక్రమ రవాణాను అడ్డుకోబోయిన రైతులను, గ్రామస్తులను మైనింగ్ నిర్వాహకులు బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం.

**తక్షణ చర్యలు అవసరం**

పర్యావరణాన్ని నాశనం చేస్తూ, ప్రభుత్వ భూములను గుల్ల చేస్తున్న ఈ రాత్రివేళల మట్టి దందాపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. టాస్క్‌ఫోర్స్ బృందాలను రంగంలోకి దించి, రాత్రివేళల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, అక్రమంగా మట్టిని తవ్వుతున్న వారిపై, తరలిస్తున్న వాహనాలపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ఆధునిక సౌకర్యాలు... అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలలో చేరండి

- ఉమేష్ కుమార్, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్

**హుస్నాబాద్ జూన్ 15 ప్రజాతీర్పు**

హుస్నాబాద్‌లోని శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ సందర్శించి నూతన కెమిస్ట్రీ, ఫిజిక్స్, కంప్యూటర్ ల్యాబ్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి టీజీ ఈసెట్, 19 నుంచి టీజీ ఈఏపీసెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కేంద్రాలు కళాశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీఎస్ఈ, సీఎస్ఈ-ఏఐ, ఈసీఈ, ఐటీ కోర్సుల్లో మొత్తం 240 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల్లో అధిక ఖర్చులు పెట్టకుండా స్థానిక విద్యార్థులు హుస్నాబాద్ కళాశాలలో చేరాలని సూచించారు. గేట్ పరీక్షకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్, ప్లేస్‌మెంట్ మార్గదర్శకత్వం, డిజిటల్ తరగతులు, ఏసీ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మాపూర్‌లో రూ.27 కోట్లతో నూతన కళాశాల భవనం, రూ.15 కోట్లతో బాలుర-బాలికల హాస్టళ్ల నిర్మాణ పనులు మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ సతీష్, కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో చర్మవ్యాధుల చికిత్సకు నూతన పరికరాలు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 14**



పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో చర్మవ్యాధుల చికిత్స కోసం నూతన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చినట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. గౌరవనీయులైన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణరావు, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష, ఐఏఎస్ ప్రత్యేక చొరవతో ఈ పరికరాలను ఆసుపత్రికి సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఈ ఆధునిక పరికరాల సహాయంతో చర్మంపై ఏర్పడే పులిపిరులు (వార్ట్స్), స్కిన్ ట్యాగ్‌లను సులభంగా తొలగించడంతో పాటు ఇతర చిన్నపాటి చర్మ సంబంధిత సమస్యలకు కూడా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని తెలిపారు. పెద్దపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఈ ప్రత్యేక వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ కె. శ్రీధర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.




## సత్యం జర్నలిస్టును పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

- జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.
- బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్ రావు.

**నర్సంపేట జూన్ 15 ప్రజా తీర్పు**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో సీనియర్ జర్నలిస్ట్ పాలంచ సత్యనారాయణపై జరిగిన దాడిని భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ ఎస్) పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది ఈ ఘటనపై మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారి స్వగృహంలో పరామర్శించినారు దాడి మీద స్పందిస్తూ జర్నలిస్టులపై ఇలాంటి భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికే ప్రమాదం అని పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు రక్షణ కల్పించి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు దాడి జరిగి నాలుగు రోజులు గడుస్తున్న ఇప్పటివరకు నిందితుని అరెస్టు చేయలేదు.. ఈ ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులకు రక్షణ లేదు జర్నలిస్టులకు రక్షణ లేదు దాడులు నిత్య కృత్యంగా మారాయి.. నర్సంపేట పట్ట ణంలో అడుగుతున్న ఇలాంటి సంఘటన పట్ల పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనీజా అబివృద్ధి సంస్థ డైరెక్టర్ నాడం శాంతి కుమార్ పార్టీ కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ , కాంటెస్టెడ్ కౌన్సిలర్లు పెండమ్ శివానంద మోతే తిరుపతి రెడ్డి బీరం నాగిరెడ్డి పార్టీ నాయకులు నాడం నగేష్ జగ్గారావు ఇతర నాయకులు పాల్గొన్నారు..

## భారత్-ఏకు భంగపాటు




ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్-ఏ జట్టుకు మరో షాక్ తగిలింది. తిలక్‌వర్మ సారథ్యంలోని జట్టు శ్రీలంక-ఏ చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. సోమవారం నాటకీయ పరిణామాల మధ్యసాగిన పోరులో భారత్ సూపర్ ఓవర్‌లో లంక చేతిలో పరాజయం పాలైంది. తొలుత ఇరు జట్ల స్కోర్లు సమం(265) కావడంతో విజేతను నిర్ణయించేందుకు సూపర్ ఓవర్ అనివార్యమైంది. భారత బౌలర్ అర్షద్‌ఖాన్ వేసిన ఈ ఓవర్లో లంక వికెట్ నష్టపోకుండా 16 పరుగులు చేసింది. ఆ తర్వాత భారత్-ఏ తరఫున సూర్యాంశ్ షెగ్డె, వైభవ్ సూర్యవంశీ ఆరు బంతుల్లో 9 పరుగులు మాత్రమే చేయడంతో జట్టుకు ఓటమి తప్పలేదు. అంతకుముందు భారత్-ఏ 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020